కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : శనివారం, 18 మే 2024
సంపుటి: 14, సంచిక: 43, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

### ఎన్నికల హింసకు కారణం

# ఎన్నికల కమిషన్..!

## కుప్పంలో వైకాపా విజయం ఖాయం




**అమరావతి మే 17(నిఘా న్యూస్):** ఎన్నికల్లో విజయంపై తాము పూర్తి విశ్వాసంతో ఉన్నామని గత ఎన్నికల్లో గెలిచిన సీట్ల కంటే ఈ సారి ఎక్కువే గెలుస్తామని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అంతేకాదు కుప్పంలోనే వైకాపా విజయం సాధిస్తోందని అన్నారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని ఆ పార్టీ *మిగతా2లో..*

### వివేకా హత్య ప్రస్తావనపై సుప్రీం స్టే

02







## రామ మందిరాన్ని...

# కూలుస్తామని అంటున్నారు

## అలాంటి వారికి ఓటర్లు బుద్ధి చెప్పాలి

- ప్రధాని పదవి కోసం కూటమి నేతల పగటి కలలు
- మేము హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నాం
- ఇండియా కూటమి బలహీనతే మా బలం
- బుల్‌డోజర్ల ఉపయోగం యోగి నుంచి తెలుసుకోవాలి
- అఖిలేష్ యాదవ్ కొత్త ఆంటీ గొడుగు కింద చేరారు
- యూపి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**లక్నో మే 17(నిఘా న్యూస్):** రాయబరేలి ప్రజలు ప్రధానిని ఎన్నుకుంటారంటూ కాంగ్రెస్ నేత ఒకరు చెప్పడాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం 'హ్యాట్రిక్' సాధించి తీరుతుందని అన్నారు. ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారని అన్నారు. 'ఇండియా' కూటమి నేతలు ఒక్కొక్కరే జారుకుంటున్నారని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ రాజకుమారుడు అఖిలేష్ యాదవ్ ఒక కొత్త ఆంటీ (మమతా బెనర్జీ) గొడుగు కింద చేరారు. ఆ కొత్త ఆంటీ పశ్చిమబెంగాల్‌లో ఉంది. వీరికు బయట నుంచి మద్దతు ఇస్తామని ఆ కొత్త ఆంటీ ఇండియా కూటమికి చెబుతోందని మోదీ వ్యాఖ్యానించారు. దేశాన్ని మెరుగు పరచేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఒకవైపు, దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఇండియా కూటమి ఒకవైపు ఉందని, ఎన్నికలు నడుస్తున్న కొద్దీ ఇండియా కూటమి నేతలు ఒక్కొక్కరే కూటమి నుంచి జారి పోరుతున్నారని చెప్పారు. కేంద్రంలో రాబోయే కొత్త ప్రభుత్వంలో పేదలు, యువకులు, మహిళలు, రైతుల కోసం ఎన్నో పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకోనున్నామని మోదీ చెప్పారు. జాతీయ *మిగతా2లో..*

### నేడు మంత్రివర్గ

# సమావేశం

## సిఎం రేవంత్ అధ్యక్షతన రుణమాఫీ, విభజన అంశాలతో పాటు పలు సమస్యలపై చర్చ



**హైదరాబాద్ మే 17(నిఘా న్యూస్):** కొద్ది రోజుల విరామం తరవాత తెలంగాణ మంత్రి వర్గం శనివారం సమావేశం అవుతోంది. పార్లమెంట్ ఎన్నిక లనేపథ్యంలో ప్రభుత్వ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. కోడ్ కారణంగా ఏ పనీ చేయలేక పోయారు. ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు సిఎం రేవంత్, మంత్రులు సచివాలయం నుంచి తమ విధులను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో శనివారం రాష్ట్ర *మిగతా2లో..*

### ఎన్నికల హింసపై...

# నేడు సిట్ నివేదిక

- అదనంగా 25 కంపెనీల కేంద్ర బలగాల రాక
- అల్లర్లు జరిగిన ప్రాంతాలలో పోటీలో ఉన్న అభ్యర్థుల గృహనిర్బంధం

02




### ఆస్తికోసం తల్లి...

## అంత్యక్రియలను ఆపిన పిల్లలు

**సూర్యాపేటలో మానవత్వం మంట కలిసిన ఘటన**



*సూర్యాపేట మే 17(నిఘా న్యూస్)* మానవత్వం మంట కలిసిపోతుంది. మానవ సంబంధాలు, విలువలు రోజురోజుకు దిగజారుతూ అంతరించి పోతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య ఒకప్పుడు ప్రేమానురాగాలు ఉండేవి. రాను రాను డబ్బుపై వ్యామోహం పెరిగి బంధుత్వాలు తగ్గుకుంటూ వస్తున్నాయి. ఆస్తి పాస్తులు ఉంటే చాలు తల్లిదండ్రులు కూడా అవసరం లేదని రుజువు చేస్తున్న *మిగతా2లో..*



### తెలంగాణలో

# రియల్ ప్రోత్సాహకాలు

## హరిత భవన నిర్మాణాలకు ఆదరణ

**గ్రీన్ బిల్డింగ్ ప్రాపర్టీ షో ప్రారంభంలో మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్ మే 17(నిఘా న్యూస్):** ప్రతి పౌరుడు లబ్ధి పొందేలా తమ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు ఉంటాయని తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దీర్ఘకాలిక వ్యూహాలతో ముందుకెళ్తున్నామని చెప్పారు. నిర్మాణ రంగంలో హరిత భవనాలు పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నగరంలోని హైటెక్స్‌లో గ్రీన్ బిల్డింగ్ ప్రాపర్టీ షోను మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. 40 శాతం విద్యుత్‌ను నిర్మాణరంగం వినియోగిస్తోంది. కర్బన ఉద్గారాలు సైతం *మిగతా2లో..*

## బిఆర్‌ఎస్‌ను వెనకేసుకొచ్చిన విజయశాంతి..!

- దక్షిణాదిలో ప్రాంతీయ పార్టీలదే ప్రాబల్యం
- ప్రాంతీయ భావోద్వేగాలను తక్కువ చేయరాదు
- బిఆర్ఎస్‌కు అనుకూలంగా విజయశాంతి వ్యాఖ్యలు

02



### కోహెడ నుండి అంతర్జాతీయ

# ఎగుమతులు

## ఖమ్మం మార్కెట్ అభివృద్ధికి ప్రణాళికలు

- మార్కెట్ యార్డులపై సోలార్ ప్యానెల్ల ఏర్పాటు
- జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం
- టెస్కో ద్వారా శానిటరీ నాప్‌కిన్‌ల తయారీ
- ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి తుమ్మల

**హైదరాబాద్ మే 17(నిఘా న్యూస్):** తెలంగాణకు తలమానికంగా నిలవనున్న కొహెడ పండ్ల మార్కెట్ నుంచి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా చర్యలు తీసుకోనున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దీనిని అంతర్జాతీయ స్థాయి మార్కెట్‌గా అభివృద్ధి చేస్తామని అన్నారు. అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడారు. అన్ని మౌళిక సదుపాయాలతో కొహెడ మార్కెట్ యార్డుని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును కూడా *మిగతా2లో..*



### రాజ్యాంగం కనుమరుగైతే...

# మానవ హక్కులకు మంగళం

## రాజ్యాంగాన్ని బుట్ట దాఖలా చేస్తామని స్పష్టంగా చెబుతున్న మోడీ

- అమేథీతోనే ఉన్నాను..ఉంటాను కూడా
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఉద్వేగం



*అమేథీ మే 17(నిఘా న్యూస్):* కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అమేథీపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అమేథీ నుంచే తాను రాజకీయాలు నేర్చుకున్నానని, తాను వారితోనే ఉన్నానని, ఉంటానని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలో కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థి కేఎల్ శర్మ తరపున శుక్రవారంనాడు ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాహుల్‌తో పాటు అఖిలేష్ కూడా ప్రచారానికి *మిగతా2లో..*



### లిక్కర్ కేసు కేసే కాదు...

# అదొక ప్రభుత్వ విధానం

- కవిత లంచం డిమాండ్ చేసినట్లు ఆధారాలు లేవు
- తీహార్ జైలులో కవిత ధైర్యంగా ఉన్నారు
- కవితను కలిసిన ఆర్ఎస్ ప్రవీణ్, బాల్క సుమన్

02

# ఏపీలో వైసిపి రౌడీల దాడులు

## పోలీసుల తీరుతోనే చెలరేగిన అల్లర్లు

- విశాఖలోనూ ప్రశాంతతను దెబ్బతీసారు
- పిన్నెల్లి అరెస్ట్‌తోనే పల్నాడులో శాంతి
- టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు



*అమరావతి మే 17(నిఘా న్యూస్):* రాష్ట్రంలో పోలింగ్ అనంతరం వైసీపీ రౌడీల దాడులపై తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులను కంట్రోల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని విమర్శించారు. చివరికి ప్రశాంతమైన విశాఖలో కూడా వైసీపీ మూకలు దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ *మిగతా2లో..*

## రామ మందిరాన్ని... కూలుస్తామని అంటున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ప్రయోజనాలకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే అంకితమైందని చెప్పారు. ఇండియా కూటమి నేతలు ప్రధానులవుతామంటూ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తాను 'హ్యాట్రిక్' కొట్టేందుకు, సమాజంలోని అన్నివర్గాల కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 500 ఏళ్ల తర్వాత రామాలయం కల సాకారమైందంటే దానికి ప్రజల ఓటు బలమే అందుకు కారణమని అన్నారు. రామమందిరంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తోసిరాజనేందుకు, మందిరంపై బుల్‌డోజర్ నడిపేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నట్టు తమకు తెలిసిందని, న్యాయబద్ధంగా బుల్డోజర్ నడిపించడం ఎలాగో యోగి ఆదిత్యనాథ్ నుంచి కాంగ్రెస్ వాళ్లు తెలుసుకోవాలని సూచించారు. ఇండియా బ్లాక్‌కు ప్రజలు ఓటు వేసి అధికారం ఇస్తే, ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, ఓబీసీల రిజర్వేషన్లను లాక్కొని తమ ఓటర్లకు ఇవ్వడం ద్వారా బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుందని హెచ్చరించారు. ప్రధానమంత్రి యూపీలోని ఫతేపూర్, హమీర్‌పూర్‌లోనూ శనివారం బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు

## తెలంగాణలో రియల్ ప్రోత్సాహకాలు

(మొదటిపేజీ తరువాయి)

వెలువడుతున్నాయి. హరిత భవనాల గురించి కొనుగోలు దారులకు నిర్మాణ సంస్థలు అవగాహన కల్పించాలి. 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వీటి నిర్మాణం ప్రారంభమైంది. ప్లాస్టిక్ వినియోగంపై కేంద్రంలోని అప్పటి మన్మోహన్‌సింగ్ సర్కారు కఠిన చట్టాలను తీసుకొచ్చింది. గతంలో పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ఆకస్మిక తనిఖీలు చేశాను. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. మా ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ఐటీ రంగంలో రూ.వేలకోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. దీనివల్ల ఉద్యోగాలతో పాటు పరోక్షంగా ఎన్నో అవకాశాలు లభిస్తాయి. సులభతర వాణిజ్య విధానానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పెట్టుబడిదారులు, నిర్మాణ సంస్థలు, స్థిరాస్తి రంగానికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని శ్రీధర్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ కేసు కేసే కాదు... అదొక ప్రభుత్వ విధానం

**న్యూఢిల్లీ మే 17(నిఘా న్యూస్):** లిక్కర్ స్కామ్‌లో అరెస్టై జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో బీఆర్ఎస్ నేతలు ములాఖత్ అయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ పది గంటలకు తీహార్ జైలుకు వెళ్లి ఆమెతో మాట్లాడారు. జైలులో కవితతో సమావేశం అనంతరం వీరిడియాతో మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కవిత చాలా ధైర్యంగా ఉన్నారు. నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటాననే నమ్మకంతో ఉన్నారు. రాజకీయ దురుద్దేశంతో పెట్టిన కేసులని లాయర్‌కి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ అరెస్టు చేశారంటేనే ఎంత దారుణంగా ఉన్నారో అర్థం అవుతుంది. రాత్రికి రాత్రి జడ్జిని మార్చారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి ఆ ప్రభుత్వాలు పాలసీలు రూపొందిస్తారు, అందులో ఉన్నవాళ్ళందరిని దోషులుగా చేరుస్తామంటే ఎలా?. రైతు చట్టాలు సహా అనేక పాలసీలు మోడీ తీసుకొచ్చారు. అవి ఎవరి ప్రయోజనాలకోసం తీసుకొచ్చారని అన్నారు. కవిత దగ్గర నుంచి ఒక్క రూపాయి డబ్బు దొరక్కుండా పీఎంఎల్‌ఏ ఎలా వర్తిస్తుందని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. లంచం డిమాండ్ చేసినట్లు ఆధారాలు లేవని అవినీతి నిరోధక చట్టం ప్రకారం సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తారని నిలదీశారు. వాళ్ళ పేర్లు, వీళ్లా పేర్లు చెప్పండి అంటూ కవితపై అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లుగా కవిత చెప్పారు. ఈడీ దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బీజేపీ లో చేరిన వారిపై ఒకలా, చేరనివారిపై మరోలా సెలెక్టివ్ గా ఈడీ వ్యవహరిస్తోంది. విపక్షాల గొంతు నొక్కేందుకు సీబీఐ, ఈడీ ని బీజేపీ వాడుకుంటుంది. బాల్క సుమన్ మాట్లాడుతూ 'కవిత మానసికంగా బలంగా ఉన్నారు. విపక్ష నాయకులను అణిచివేయలనే అన్యాయంగా కవితను ఈకేసులో ఇరికించారు. న్యాయస్థానలపై నమ్మకం ఉంది, న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో ఉన్నారు. బీజేపీకి ఎవరు ఎదురు ఉండకూడదనే ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేసింది. ఢిల్లీ లిక్కర్ కేసు కేసే కాదు, అదొక పాలసీ. దాన్ని బూచిగా చూపించి తెలంగాణలో బిఆరెస్, ఢిల్లీలో ఆప్ పార్టీని దెబ్బతీసే కుట్ర. లిక్కర్ పాలసీతో ఢిల్లీ ప్రభుత్వానికి లాభమే జరిగింది. బీజేపీ వంటకాన్ని వండి సీబీఐ, ఈడీని ఆప్, బిఆరెస్ వీరిదకి వదిలింది. ఇలాంటి కేసులతో మమ్మల్ని భయభ్రాంతులకు గురి అవుతామనే భ్రమలో బీజేపీ నేతలు ఉన్నారు, కానీ భయపడే ప్రసక్తే లేదు. దేశంలో పాసిస్ట్ పాలన నడుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘోరంగా దెబ్బతిన్నది. బీజేపీ 220 సీట్లు దాటదు. వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. ప్రతిపక్షాల నేతలను జైల్లో పెట్టి ప్రజాతీర్పును వారికి అనుకూలంగా మార్చుకునే ఎత్తుగడలకు ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పనున్నారు. బీజేపీ కి వ్యతిరేకంగా ఎన్ని కేసులు పెట్టిన తలవంచకుండా పోరాటం చేస్తాం. మొండిగానే పోరాడుతామని కవిత చెప్పారు.

## ఏపీలో వైసిపి రౌడీల దాడులు

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చిన డబ్బులను నిరాకరించి టీడీపీకి ఓటు వేశారనే కారణంతో నలుగురిపై వైసీపీ మూకలు దాడులు చేశారని మహిళలపై కూడా పాశివికంగా దాడికి పాల్పడ్డారని చంద్రబాబు అన్నారు. ఈ దాడుల విషయంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడంవల్లనే శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. పల్నాడులో ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వైసీపీ రౌడీ మూకల ఇళ్లల్లో బాంబులు, మారణాయుధాలు పెట్టుకుని దాడులకు తెగబడుతున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పోలీసులు పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి గూండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మాచర్లలో మారణ హోమానికి కారణమైన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిపై కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేస్తే తప్ప దాడులు ఆగే పరిస్థితి లేదని అన్నారు. విజయవాడ భవానీపురంలో పోలింగ్ రోజు జరిగిన దాడి కేసులో నిందితుడు పోలీస్ స్టేషన్ నుంచి పారిపోవడం పోలీసుల ఉదాసీన వైఖరికి నిదర్శనమని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల హింసలో నిందితులపై కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన పోలీస్ అధికారులను బదిలీ చేయడమే కాకుండా వారిపై కూడా కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## ఎన్నికల హింసపై... నేడు సిట్ నివేదిక




**అమరావతి మే 17(నిఘా న్యూస్):** ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పల్నాడు, తాడిపత్రి, తిరుపతిలో పోలింగ్ రోజు, ఆ తర్వాత చెలరేగిన హింసపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటైంది. ఏడీజీ స్థాయి అధికారి నేతృత్వంలో సిట్ నియామకం అయ్యింది. ఇప్పటికే ప్రాథమిక విచారణ కూడా మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. శనివారంలోగా ఈసీకి సిట్ నివేదిక అందివ్వనున్నట్టు సమాచారం. పల్నాడు, తాడిపత్రి, తిరుపతిలలోని జరిగిన ఘటనలపై నివేదించనున్న తెలుస్తోంది. సిట్ నివేదిక ఆధారంగా ఈసీ తదుపరి చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈసీ ఆదేశాలతో హింసాత్మక ఘటనలకు కారకులైన నేతల అరెస్టులు జరిగే అవకాశం ఉంటుంది. కొందరు అభ్యర్థులతో అంటకాగిన పోలీసులపైనా ఈసీ చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. కాగా హింసాత్మక ఘటనలు జరిగిన నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థుల గృహ నిర్బంధం విధించారు. ఎమ్మెల్యే అభ్యర్థుల ఇళ్ల వద్ద సాయుధ పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశారు. అదనంగా 25 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను మోహరించాలని ఆదేశించగా ఇప్పటికే రాష్ట్రానికి 20 కంపెనీల పారామిలిటరీ బలగాలు చేరుకున్నాయి. కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేయనున్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత, కౌంటింగ్ ఏర్పాట్లను సీఈవో పరిశీలించనున్నారు.

# నేడు మంత్రివర్గ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

కేబినేట్ సమావేశం జరుగనుంది. ఇందులో ప్రధానంగా రైతుల రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. రాష్ట్ర పునర్విభజన జరిగి పదేండ్లు పూర్తి కానుండటంతో పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్నవి, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్‌లో చర్చించనున్నారు. . ఉద్యోగులు, ఆస్తులు, అప్పుల విభజనపై నివేదిక ఇవ్వాలన్న సీఎం రేవంత్. ఇప్పటికే అధికారులను ఆదేశించారు. రెండు రాష్ట్రాల సయోధ్యతో ఉద్యోగుల బదిలీ సమస్యను పరిష్కరించాలన్నారు సీఎం రేవంత్. క్లిష్టమైన అంశాలపై రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా కార్యాచరణ ఉండాలని అనుకుంటున్నారు. దీనికి సంబంధించి కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అలాగే ఆగస్ట్ 15 లోపు రైతుల రుణమాఫీ చేసి తీరాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన నిధుల సమీకరణపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

తెలంగాణలో దాదాపు 40 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. రూ. రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీని కోసం రూ. 34 వేల కోట్ల వరకు నిధులు అవసరం అవుతాయని అంచనా. రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తాయన్న దానిపై రేవంత్‌కు క్లారిటీ ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారు. ఆ దిశగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ధాన్యం కొనుగోళ్ల పురోగతిని సమీక్షించి, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చ జరుగనుంది. రాష్ట్ర ఆదాయం పెంచుకునే దిశగా వనరుల సమీకరణ, ఆదాయ పెంపు ప్రత్యామ్నాయాలపై కేబినేట్ లో చర్చిస్తారు. కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను సమర్పించింది. నివేదికలోని సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ



సమావేశంలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూన్ నుంచి కొత్త విద్యాసంవత్సరం ఆరంభమవుతుంది. స్కూల్, కాలేజీల ప్రారంభానికి ముందే అవసరమైన సన్నాహక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్లు పంపిణీ తదితర అంశాలను చర్చించనున్నారు. అలాగే కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణపైనా చర్చించే అవకాశం ఉంది. గత ప్రభుత్వం హయాంలో ఈ విషయంలో అస్సలు పట్టించుకోలేదు.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వంద రోజుల పాలన అనంతరం ఎన్నికల కోడ్ వచ్చింది. ఈ వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను హడావుడిగా అమలు చేశారు. ఆ పథకాల అమలు తీరుపైనా కేబినెట్ లో చర్చించే అవకాశాలు ఉన్నాయి. లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకునేందుకు చర్చించనున్నారు. అలాగే నెరవేర్చాల్సిన హామీలు స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు లోక్ సభ ఎన్నికల పోలింగ్ సరళిపైనా మంత్రులతో .. కేబినెట్ భేటీ అనంతరం రేవంత్ చర్చించే అవకాశం ఉంది.

# ఎన్నికల హింసకు కారణం ఎన్నికల కమిషన్..!

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఓటింగ్ సరళిని చూసి ప్రభుత్వ వ్యతిరేక ఓటు అనుకోవద్దన్నారు. చంద్రబాబుకు ఆయన వీరిద ఆయనకే నమ్మకం లేదు. చంద్రబాబు పూర్తిగా నెగిటివ్ క్యాంపెన్ చేశారు. జగన్ ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లింది. కుప్పంలోనూ వైఎస్సార్‌సీపీ గెలవబోతోంది. కుట్రపూరితంగా కేంద్రం సహాయంతో కొందరు అధికారులను తప్పించారు. ల్యాండ్ టైట్లింగ్‌పై చంద్రబాబు అర్థంలేని ఆరోపణలు చేశారు. చంద్రబాబు హామీలపై ప్రజలకు నమ్మకం లేదని సజ్జల పేర్కొన్నారు. పోలీసులు పెద్దారెడ్డి ఇంట్లోని సీసీటీవీలు ధ్వంసం చేయడం అన్యాయం. పెద్దారెడ్డి ఇంట్లో పోలీసులు సీసీ కెమెరాలు ధ్వంసం చేయడమేంటి..! దాడిపై ఈసీకి ఫిర్యాదు చేస్తున్నాం అని సజ్జల చెప్పారు. కౌంటింగ్‌లో అక్రమాలు జరుగుతాయని అనుకోవడం లేదు.. కౌంటింగ్‌లో అక్రమాలు జరిగితే ఎదుర్కొంటాం. ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతున్నాం. ఇప్పటికేనీ ఈసీ తప్పు సరిదిద్దుకుంటే మంచిందని సజ్జల హితవు పలికారు. మళ్లీ అధికారంలోకి వస్తున్నాం. సాంప్రదాయ ఓటు బ్యాంక్ మావైపు ఉంది. మాకు కాన్ఫిడెన్స్ ఉంది, ఓవర్ కాన్ఫిడెన్స్ లేదు. ప్రజలు ఓటింగ్ లో పాల్గొన్న తీరు చూస్తుంటే మళ్ళీ విజయం సాధిస్తాం. పొలింగ్ పర్సంటేజ్ పెరిగితే మేము ఓడిపోతామన్న భ్రమలో టీడీపీ ఉంది. మాపై వ్యతిరేకత ఉన్న వర్గాలు ఎక్కడా లేవు. ప్రజలు నమ్మటం లేదని చంద్రబాబు సూపర్ సిక్స్ గురించి ప్రచారం చేసుకోలేదు. వివేకా హత్య,



ల్యాండ్ టైట్లింగ్ గురించి తప్ప తాను చేసే మంచి గురించి ఎక్కడైనా చెప్పాడా. సీఎం జగన్ చేసిన అభివృద్ధి సంక్షేమం అభివృద్ధి చూసి ఓటు వేయాలని అడిగారు. నన్ను చూసి నేను చేసిన మంచి చూసే ఓటు వేయాలని జగన్ అడిగారు. టీడీపీ గెలవడానికి ఉన్న ఒక్క కారణమైనా చెప్పగలరా అంటూ సజ్జల ప్రశ్నించారు. చంద్రబాబు కూడా ఎన్నికల్లో విజయం సాధిస్తామని చెప్పలేక పోతున్నారు. టీడీపీ కూటమి వలనే పోలింగ్ లో హింస జరిగింది. వారు చెప్పిన అధికారులే హింసకు కారణమయ్యారు. ఇప్పుడు వాళ్లనే ఈసీ తొలగించి చర్యలు తీసుకుంది. ఇంకా తొలగించాల్సిన వాళ్ళు కొందరు ఉన్నారు. పోలింగ్‌కు ముందు అడ్డగోలుగా అధికారుల బదిలీ చేశారు. అల్లర్లు జరిగాయి అంటే ఈసీ విఫలం అయ్యినట్లే. వీటి వెనుక చంద్రబాబు పాత్ర ఉన్నట్లే. ఈఆఫీసు అప్ గ్రేడ్ చేస్తుంటే గవర్నర్‌కు లేఖలు రాస్తున్నారు. రికార్డులు మాయం అవుతున్నాయని పిచ్చి పిచ్చి లేఖలు రాస్తున్నారని సజ్జల ధ్వజమెత్తారు. తాడిపత్రిలో పెద్దారెడ్డి ఇంట్లో పోలీసులే సీసీ కెమెరాలు మానేసింది?. ల్యాండ్ టైటలింగ్ అమలు చేయాలని నీతి అయోగ్ చెప్పింది. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగాలంటే పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రాను తొలగించాలి. టీడీపీ కొంతమంది పోలీసులను తమ ఏజెంట్లుగా మార్చుకుంది. ప్రశాంతంగా కౌంటింగ్ జరగాలని కోరుకుంటున్నాం. ఎన్నికల కమిషన్ బాధ్యతాయుతంగా ఉంటే ఇంత విధ్వంసం అల్లర్లు జరిగేవి కావు. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న వారిని పక్కన పెట్టాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతున్నాం. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు అన్ని ప్రాంతాల్లోనూ గెలుస్తాం. జగన్ పాలనలో లబ్ది పొందని వర్గాలు, న్యాయం జరగని కుటుంబం అంటూ ఏవిరీ లేవు. అందరికీ మేలు చేసినందునే భారీ సీట్లతో గెలవబోతున్నాం అని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు వైసీపీనే గెలుస్తుందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తమ పార్టీ గెలుపుపై తమకు పూర్తి నమ్మకం ఉందని పేర్కొన్నారు. తమ గెలుపుపై కాన్ఫిడెన్స్ ఉంది కానీ.. ఓవర్ కాన్ఫిడెన్స్ లేదని స్పష్టం చేశారు. పోలింగ్ శాతం పెరిగితే గెలుస్తామన్న భ్రమలో టీడీపీ ఉందని విమర్శించారు. చంద్రబాబు అప్పుడే అధికారంలోకి వచ్చినట్లు భావిస్తున్నారని తెలిపారు.

## ఆస్తికోసం తల్లి... అంత్యక్రియలను ఆపిన పిల్లలు

(మొదటిపేజీ తరువాయి)

ఘటనలు చూస్తున్నాం. తల్లిదండ్రులు తమ బిడ్డలను ఎంతో ప్రేమానురాగాలతో పెంచి పెద్ద చేస్తారు. కానీ చివరికి అలాంటి తల్లి దండ్రులని పట్టించుకోని దీన స్థితి నెలకొంది. బంగారం, డబ్బుల కోసం చివరకు చనిపోయిన తల్లి అంత్యక్రియలు నిర్వహించకుండా రెండు రోజులు రోజులు ఆపిన ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని కందులవారి గూడెం గ్రామంలో వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

కందులవారిగూడేనికి చెందిన వేము వెంకటరెడ్డి, లక్ష్మమ్మ (80) దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. గతంలోనే లక్ష్మమ్మ భర్త వెంకటరెడ్డి, చిన్న కుమారుడు కూడా చనిపోయారు . దీంతో నేరేడుచర్లలో ఉంటున్న చిన్న కుమార్తె వద్ద గత ఐదేళ్లుగా లక్ష్మమ్మ ఉంటుంది. లక్ష్మమ్మ ఇటీవల కాలు జారి కింద పడింది. దాంతో ఆమెను మిర్యాలగూడలోని ఓ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు . ఆమె పరిస్థితి విషమించడంతో ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు సూచించారు. దీంతో లక్ష్మమ్మను ఆక్సిజన్ సపోర్ట్‌తో చిన్నకుమార్తె తన ఇంటికి తీసుకెళ్లింది. బుధవారం రాత్రి 9 గంటలకు ఇంటి ముందు ఉన్న వెంచర్ వద్ద అంబులెన్స్ వచ్చి ఆగింది. ఈలోగా లక్ష్మమ్మ కుమారుడు అక్కడికి చేరుకుని.. పెద్దమనుషులతో పంచాయితీ పెట్టించారు. లక్ష్మమ్మను కందులవారిగూడెం తీసుకెళ్తానని చెప్పడంతో మిగతా కూతుళ్లు ఆస్తి పంపకాలు తేలే వరకు అంబులెన్స్ కదిలేది లేదని పట్టుపట్టారు. చివరకు రాత్రి 11 గంటల సమయంలో లక్ష్మమ్మ కన్నుమూశారు. మృతదేహాన్ని కందులవారిగూడెం తరలించినా కొడుకు కూతుళ్ల పంచాయితీ మాత్రం ఆగలేదు. లక్ష్మమ్మ గతంలో రూ.21 లక్షల వరకు పలువురికి అప్పులిచ్చారు. ఆమె ఒంటిపై 20 తులాల బంగారు ఆభరణాలున్నాయి. అయితే లక్ష్మమ్మ వైద్య ఖర్చులు భరించిన చిన్నకూతురికి రూ.21 లక్షల్లోంచి రూ.6 లక్షలు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. మిగిలిన రూ.15 లక్షలకు సంబంధించిన పేపర్లను కుమారుడికి అప్పజెప్పారు. 20 తులాల బంగారు ఆభరణాలను ముగ్గురు కూతుళ్లు పంచుకున్నారు. అంతా అయిపోయిందిలే అనుకుంటున్నా సమయంలోనే కుమారుడు కొత్త పేచీ పెట్టాడు. తాను అంత్యక్రియల ఖర్చు భరించలేనని, తనకు డబ్బులిస్తేనే తలకొరివి పెడతానన్నాడు. శుక్రవారం ఉదయం పెద్ద మనుషులు అంత్యక్రియల ఖర్చుకు రెండు లక్షలు ఇప్పియడంతో ఆ పంచాయితీ కొలిక్కి వచ్చింది. తర్వాత ఆమె అంత్యక్రియలను నిర్వహించారు.

## రాజ్యాంగం కనుమరుగైతే... మానవ హక్కులకు మంగళం

(మొదటిపేజీ తరువాయి)

హాజరయ్యారు. ఐదో విడత పోలింగ్‌లో భాగంగా మే 20న అమేథీలో పోలింగ్ జరుగనుంది. రాహుల్ తన ప్రసంగంలో 42 ఏళ్ల క్రితం తన తండ్రి రాజీవ్ గాంధీతో కలిసి అమేథీకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాల గురించి తాను ఏది నేర్చుకున్నా అది ఇక్కడి (అమేథీ) నుంచే నేర్చుకున్నానని, ప్రజలే తనకు నేర్పారని చెప్పారు. తాను తొలిసారి అమేథికి వచ్చిన సమయంలో అప్పుడు రోడ్లు కానీ, అభివృద్ధి కానీ లేదన్నారు. తన తండ్రికి, అమేథీ ప్రజలకు మధ్య ఉన్న ప్రేమానుబంధానికి తానే సాక్షినని చెప్పారు. తాను కూడా ఇదే తరహా రాజకీయాలను పాటిస్తున్నానని తెలిపారు. తాను రాయబరేలి నుంచి పోటీ చేస్తున్నప్పటికీ అమేథీతో మొదట్నించీ తనకున్న అనుబంధం చెక్కుచెదరదని, ఎప్పటికీ అమేథీ ప్రజల వెన్నంటి ఉంటానని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికలు చాలా కీలకమని రాహుల్ తెలిపారు. ఒక రాజకీయ పార్టీ, ఆ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని తిరగరాస్తామని, రాజ్యాంగాన్ని బుట్టదాఖలా చేస్తామని తొలిసారి చాలా స్పష్టంగా చెబుతున్నారని పరోక్షంగా బీజేపీని ఉద్దేశించి విమర్శించారు. రాజ్యాంగాన్ని చెరిపేద్దామా? రాజ్యాంగాన్ని తుడిచిపెట్టే శక్తి ఈ ప్రపంచంలో ఎవరికైనా ఉందా? అని ప్రజలను ఉద్దేశించి రాహుల్ ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని ప్రజలే పరిరక్షించుకోవాలని,



రాజ్యాంగమే ప్రజా వాణి, ప్రజా భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ఈ దేశంలో పేద ప్రజలకు ఏది చేసినా, రైతులకు సహాయపడినా, హరిత విప్లవం తెచ్చినా రాజ్యాంగంతోనే సాధించామని చెప్పారు. రాజ్యాంగానికి చరమగీతం పాడాలని నరేంద్ర మోదీ కోరుకుంటున్నారని, రాజ్యాంగం కనుమరుగైతే ఇక ప్రభుత్వ రంగమనేదే ఉండదని, ఉద్యోగాలు ఉండవని, ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకుందని, రిజర్వేషన్లకు స్వస్తి పలుకుతారని, ప్రజల హక్కులు ఒక్కొక్కటి ఊడలాక్కుంటారని రాహుల్ హెచ్చరించారు. కేవలం ఎంపిక చేసిన 2225 మంది కుబేరుల కోసం రైతులు, కార్మికులు, యువత, తల్లులు, సోదరీమణుల హక్కులను హరిస్తారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 140 సీట్లు సాధించడం కూడా కష్టమేనని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. నాలుగు విడతల ఎన్నికలు పూర్తయ్యే సరికే బీజేపీ ఓటమిదశకు చేరుకుందన్నారు. వారి రథం మునకలేస్తోందని, 400 సీట్లు తమ లక్ష్యమని నినాదాలిచ్చినా ప్రజలు 140 సీట్లకే పరిమితం చేయనున్నారని చెప్పారు. రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను మార్చాలనుకుంటున్న వారిని ప్రజలే మార్చాలనుకుంటున్నారని అన్నారు.

## వివేకా హత్య ప్రస్తావనపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ మే 17(నిఘా న్యూస్):** సుప్రీం కోర్టులో వైసీపీ అధినేత, సీఎం వైయస్ జగన్ కు మరో ఎదురు దెబ్బ తగిలింది. వైయస్ వివేకా హత్య కేసు అంశాన్ని ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించ కూడదంటూ కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు శుక్రవారం స్టే విధించింది. అలాగే వైయస్ షర్మిలతో పాటు ఇతరులపై దాఖలైన కోర్టు ధిక్కరణ కేసులపైనా కూడా సుప్రీంకోర్టు స్టే విధించింది. ఎన్నికల ప్రచారంలో వైయస్ వివేకా హత్య కేసు ప్రస్తావించవద్దంటూ కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు భావ ప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధంగా ఉన్నాయని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది. దీంతో ఈ అంశంలో వైయస్ షర్మిల, సునీత నర్రెడ్డిలకు ఊరట లభించినట్లు అయింది. అయితే ఇప్పటికే ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు పెద్దగా లాభించే అవకాశం లేదు. కడప లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల బరిలో దిగారు. ఆ క్రమంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తన చిన్నాన్న వైయస్ వివేకా హత్య అంశాన్ని పదే పదే ప్రస్తావించారు. ఈ హత్య కేసులో అసలు సిసలు సూత్రధారులంటూ కడప ప్రస్తుత ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ భాస్కరరెడ్డిలను ఆమె వివిధ సందర్భాల్లో గుర్తు చేస్తున్నారు.

## కోహెడ నుండి అంతర్జాతీయ ఎగుమతులు

(మొదటిపేజీ తరువాయి)

అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో మార్కెటింగ్, గిడ్డంగుల సంస్థ గోదాములపై సౌరశక్తి ప్యానెల్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలి. తరచూ సంభవిస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులు పంట నష్టపోకుండా ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం టెస్కో సంస్థ ద్వారా రాష్ట్రంలో శానిటరీ నాప్‌కిన్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలి. అలాగే, బుగ్గపాడు మెగా టెక్స్‌టైల్ పార్కులో వచ్చే నెలలలో పరిశ్రమల ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకోవాలని తుమ్మల అధికారులకు దిశానిర్దేశం చేశారు. టెస్కో ద్వారా రాష్ట్రంలో శానిటరీ నాప్ కిన్ తయారీ యూనిట్ల ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సచివాలయంలో తుమ్మల నాగేశ్వరరావు తన శాఖలపై పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, టీ.ఎస్.ఐ.ఐ.సి ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, జౌళిశాఖ సంచాలకులు అలుగు వర్షిణి, హార్టికల్చర్ సంచాలకులు అశోక్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీబాయితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల వలన రైతులు పంట నష్టపోకుండా ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్కెటింగ్ , గిడ్డంగుల సంస్థ గోదాములపైన సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. కొహెడ పండ్ల మార్కెట్ నుండి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా అన్ని మౌళిక సదుపాయాలతో అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. బుగ్గపాడు మెగా టెక్స్‌టైల్ పార్కులో వచ్చేనెలలో పరిశ్రమల ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణకు తలమానికంగా నిలుస్తున్న కొహెడ పండ్ల మార్కెట్ నుంచి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కొహెడ మార్కెట్ యార్డుని అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మార్కెట్ అభివృద్ధికి సబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును సైతం అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశాలు మంత్రి నాగేశ్వర రావు జారీ చేశారు. దానితో పాటుగా రాష్ట్రంలో మార్కెటింగ్, గిడ్డంగుల సంస్థ గోదాములపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెస్కో సంస్థ ద్వారా రాష్ట్రంలో శానిటరీ నాప్‌కిన్ల తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## బిఆర్‌ఎస్‌ను వెనకేసుకొచ్చిన విజయశాంతి..!



**హైదరాబాద్ మే 17(నిఘా న్యూస్):** రాజకీయాల్లో కొంత కాలంగా సైలెంట్ గా ఉన్న విజయశాంతి హఠాత్తుగా బీఆర్ఎస్‌కు మద్దతుగా తెరపైకి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను విజయశాంతి ఖండించారు. ప్రాంతీయ భావోద్వేగాలు ప్రజా మనోభావాలను వారి ఆత్మాభిమానం వైపు నడిపిస్తూనే వస్తుండడం దక్షిణాది రాష్ట్రాల సహజ విధానమననారు. ఈ దక్షిణాది స్వీయ గౌరవ అస్థిత్వ సత్యం కాంగ్రెస్ అర్థం చేసుకున్నట్లు, బీజేపీ కనీసం ఆలోచన చెయ్యని అంశం బహుశా కిషన్ రెడ్డి ప్రకటన భావం అని చెప్పుకొచ్చారు. నిజానికి ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని బీజేపీ నేతలే కాదు కాంగ్రెస్ నేతలు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే విజయశాంతి కాంగ్రెస్ పార్టీ అర్థం చేసుకుందని. బీజేపీ నేతలే అర్థం చేసుకోలేదన్నట్లుగా సోషల్ వీరిడియాలో స్పందించారు. ప్రస్తుతం విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. గత ఎన్నికలకు ముందు ఆమె బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఆమెను పట్టించుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఆమె పేరు పరిగణనలోకి తీసకోలేదు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పట్టించుకోలేదు. కనీసం ప్రచారానికి కూడా పిలువలేదు. కాంగ్రెస్ తీరుపై ఆమె అసంతృప్తిలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. విజయశాంతి సొంత పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ తర్వాత తన పార్టీని టీఆర్ఎస్ లో విలీనం చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ తరపున ఎంపీగా గెలిచారు. పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. పార్లమెంట్ లో పోరాడారు. తెలంగాణ ఇస్తే టీఆర్ఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. అయితే తెలంగాణ ఏర్పాటు తర్వాత అలా చేయలేదని విజయశాంతి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ తరపున మెదక్ అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు.

ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనకపోయినప్పటికీ.. కాంగ్రెస్ లోనే కొనసాగారు. 2018 ముందస్తు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ గా ఉన్నారు. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. ఆ తర్వాత బీజేపీలో చేరిపోయారు. బీజేపీలో చేరినా ఎన్నికల వరకూ ఉండలేదు. బీఆర్ఎస్ ను ఓడించే పార్టీ కాంగ్రెస్సేనని అనుకుని మళ్లీ ఆ పార్టీలో చేరారు. ఇన్ని పార్టీలు మారడం వల్ల ఆమెకు రాజకీయాల్లో ప్రాధాన్యత తగ్గుతూ వచ్చింది. తాజాగా బీఆర్ఎస్ కు మద్దతుగా మాట్లాడుతూండటం ఆసక్తికరంగా మారింది.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం

### పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మౌలాలి, మే 17 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన మహోత్సవ సందర్భంగా ఆలయంలో పూజలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం హెచ్ బీ కాలనీ ప్రధాన కూడలిలో ఉన్న స్వామీ వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఆరాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ విశ్వబ్రాహ్మణ సంఘం ఛైర్మన్ లక్ష్మీ నారాయణచారి, ప్రధాన సలహాదారులు పూసల బ్రహ్మాచారి, సత్యనారాయణ చారి, కేశవరం ఆంజనేయులు చారి, అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున చారి, ప్రధాన కార్యదర్శి సమ్మని మురళి చారి, గౌరవ అధ్యక్షులు కేతోజు శ్రీనివాస చారి ఉపాధ్యక్షులు మునిగంటి రాంప్రదీప్, ప్రభాకర్ చారి, నాయకులు వసంత రావు మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖపట్నంకు కొత్త బస్సులు



**విశాఖపట్నం, మే 17 (నిఘా న్యూస్):** ఆర్టీసీలో కొత్త బస్సులు కోలాహలం నెల కొంది. పాత బస్సుల స్థానంలో వస్తున్న ఈ నయా కొత్త బస్సులతో ఆర్టీసీ సంతోషాన్ని వ్యక్తం చేసింది. 10 లక్షల కిలోమీటర్లు 15 ఏళ్లు తిరిగిన బస్సులను కాలం చెల్లిన జాబితాలో చేరుస్తారు. ఇలాంటి వాటిని తొలగించి వాటికి బదులు కొత్తవి సమకూరుస్తారు. జిల్లాలో ప్రస్తుతం 40 కి పైగా కాలం చెల్లిన బస్సులున్నాయి కాగా ఇటీవల విశాఖకు ఆరు కొత్త బస్సులను కేటాయించారు.

## వ్యాపార కేంద్రాలుగా రైతు బజార్లు



**విశాఖపట్నం, మే 17 (నిఘా న్యూస్):** విశాఖపట్నం రైతు బజార్లు ఉన్నతాధికారులకు ఆదాయ వనరులుగా మారిపోయాయి. వీటిలో ఏ ఉత్పత్తులు పెట్టినా బాగా అమ్ముడు అవుతాయని తెలియడంతో అధికారులే టోకున కొని చిల్లరగా అమ్మించి భారీగా లబ్ధి పొందుతున్నారు. వాస్తవానికి రైతు బజార్లలో రైతులతో పాటు డ్వాక్రా సంఘాలు వివిధ వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముతున్నాయి. వీరు కాకుండా సూపర్ బజార్ డీసీఎంఎస్ వాళ్లు ఒక్కో దుకాణానికి నెలకు 15 వేల అద్దె చెల్లించి కిరాణా సరుకులు బియ్యం అమ్ముకుంటున్నారు.

## సమాజానికి మార్గదర్శనం మహానుభావుల చరిత్ర

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, మే 17 (నిఘా న్యూస్):** సమాజానికి మహానుభావుల చరిత్ర అవసరమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కవి వనపట్ల సుబ్బయ్య, సింగిశెట్టి శ్రీనివాస్ రచించిన మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తిదాయక కవితా సంపుటిని శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానుభావులు అనుసరించిన స్ఫూర్తిదాయక విధానాలు వెలుగులోకి తెస్తూ నేటి ప్రజలకు నైతికవిలువలు అందిస్తున్న వనపట్ల సుబ్బయ్య, శ్రీనివాస్ లు అభినందనీయులని అన్నారు. స్వతహాగా తాను పుస్తక పఠనం అలవాటుగా ఉన్నవాన్నని, పుస్తక పఠనం వల్ల విజ్ఞానంతో పాటు పదిమందికి ఆదర్శంగా నిలిచే నిర్ణయాలు తీసుకోవడానికి దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సమాజ విశ్లేషకులు టెలిఫోన్ బలరాం, మార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్ కుమార్, సురేందర్, చిట్యాల రాము నరసింహా, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధస్వామి ఆలయంలో మాస కళ్యాణ ఉత్సవం



**కోదాడ, మే 17 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో గల శ్రీ రఘునాధస్వామి ఆలయంలో మాస కళ్యాణ ఉత్సవం కార్యక్రమం దిగ్విజయంగా జరిపించారు. ఇక నుండి ప్రతి నెల శుద్ధ నవమి నాడు కళ్యాణం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం కార్యక్రమం ఓరుగంటి రమేష్ – లక్ష్మీ దంపతులు కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు, సాధు బ్రహ్మానందం, కక్కిరేణి రామారావు, కక్కిరేణి ప్రభాకర్, డేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య, అర్చకులు పాల్గొన్నారు.

# అధికారం కోసమే బిఆర్ఎస్ అబద్ధాలు: లింగరావు

**సిద్దిపేట, మే 17 (నిఘా న్యూస్):** గత పది సంవత్సరాలు బీఆరెస్ పార్టీ అధికారంలో ఉండి ప్రజలకు చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందుకు ముందుకు సాగుతుంటే ఓరువలేక బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని వెలికట్ట చౌరస్తా వద్ద ఉన్న తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ ప్రజల కోసం, రైతుల అభివృద్ధి కోసం వందల కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి గ్రామీణ ప్రజలకు కావలసిన అభివృద్ధి పథకాలు, రైతులకు అందుబాటులో ఉండే యాంత్రీకరణ పనిముట్లు సబ్సిడీ రుణాలపై అందించి రైతు కష్టాలను దూరం చేసినట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, దివంగత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి తరహాలో ఆదర్శనీయమైన ఆరు పథకాలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తుంటే బీఆరెస్, బీజేపి నాయకులు హర్షించదగ్గడం పోయి విమర్శలు కురిపించడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు వచ్చే ఆగస్టు 15 లోపు రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి, రేవంత్ రెడ్డి రైతు బందువుడు అనిపించుకుంటాడాని అన్నారు. అంతేకాకుండా రైతులు పండించిన పంట, తడిసిన ప్రతి గింజ ను సైతం కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు అధికారులకు సూచించారు అన్నారు. ఇతర పార్టీల నాయకుల



కల్లబొల్లి మాటలు విని రైతులు మోస పోకూడదని తెలిపారు. నిత్యవసర సరుకుల్లో పేద ప్రజలకు అవసరమయ్యే సన్న బియ్యంను సకాలంలో అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సన్నద్ధమవుతుందన్నారు. రైతుల సంఖ్యాతపై ప్రాధాన్యత కల్పించడానికి ఐదు వందల రూపాయలు బోనస్ ను కూడా ఇచ్చేందుకు ప్రకటించిందని తెలిపారు. రాష్ట్రంలో పేదవాడి వెన్నంటె ఉండే విదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల సముచిత ఆలోచన విధానంతో ముందుకు సాగుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతల నరేందర్ గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దంకుల శ్రీకాంత్ గౌడ్ మండల యువజన నాయకులు మూడోజు సిద్దులు మంగలి శ్రీను బూర్గుల నరేందర్ రావు, కొండ్ర నరేందర్ మెరుగు ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు లేక రోడ్డున పడ్డ రైతులు



### అకాల వర్షాలతో పంట నష్టం: ప్రతాపరెడ్డి

**మనోహరాబాద్, మే 17 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో భారీ ఎత్తున రోడ్డు పై నిరసనను వ్యక్త పరచిన బిఆర్ఎస్ నాయకులు ప్రతాపరెడ్డి. వీరి ఆధ్వర్యంలో మండలంలోని రైతులు భారీగా పాల్గొని నిరసనను వ్యక్త పరిచారు. ఈసందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి వెలగ బెట్టింది ఏమి లేదనీ కరెంటు కష్టాలు ఏర్పడ్డాయి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక రైతులు రోడ్డున పడ్డారని, అకాల వర్షాలతో పండిన పంట నాశనం అవుతుందనీ, ఇదే బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు రాష్ట్రం సుభిక్షంగా ఉందనీ కరెంటు పోలే రైతు బందు సకాలంలో చేరిందని సబ్సిడీ విత్తనాలు అందాయని కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తీరు చూస్తుంటే అధికారాన్ని అనుభవించాలనే తపన తప్ప చేసింది ఏమి లేదనీ దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏర్పాటయి ఏడు నెలలు గడుస్తున్న రైతులకు ఏ ఒక్క సంక్షేమ పథకము అందలేదని రైతు బంధు లేక సబ్సిడీ విత్తనాలు లేక కరెంటు సరైన క్రమంలో లేక తెలంగాణ రైతాంగం విలవిల లాడుతున్నదని రైతుల పక్షాన ఆవేదన వ్యక్తపరిచారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ నాయకులు పురం రవి, పంజా బిక్షపతి, నరసింహ రెడ్డి, సతీష్ చారి ఎంపిటిసి వెంకట్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, లంబ రమేష్, మన్నె శ్రీనివాస్, చంద్రారెడ్డి, జిన్నా రాజు, ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు రైతులు భారీగా పాల్గొని నిరసన తెలిపారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు



### హాజరైన రామంతపూర్ హబ్సిగూడ కార్పొరేటర్లు

**హబ్సిగూడ, మే 17 (నిఘా న్యూస్):** సంఘ సంస్కర్త వేధాంత శిరోమణి కాలజ్ఞాన కర్త శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన మహోత్సవాలు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం శ్రీనివాసపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పెద్దలు లాలుకోట వెంకటాచారి, వేములవాడ మదన్మోహన్ చారి, కుందారం గణేష్ చారి,పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బైరోజు రామస్వామి, ప్రధానకార్యదర్శి యాలాల వెంకటేశంచారి, కోశాధికారి వేములవాడ నరసింహచారి, మేరుగోజు వేణుచారి, పగిడోజు వెంకటా చారి కర్ణకంటి అశోక్ చారి,వడ్ల సిద్ది రాములుచారి కొడపర్తి రాంచంద్రం,సుంకోజునారాయణచారి, పుల్లూరి పద్మా చారి,కొడపర్తి గోపిచారి, పాములపర్తి నరేందర్ చారి, శిల్పి శశిధర్ చారి, చెల్లోజు ఎల్లాచారి, నాగరం భాస్కర్ చారి, నాగారం శ్రీనివాస్ చారి,సిర్వోజు రవిచారి, కనపర్తి రామరత్నంచారి,రాల్లబండి కుమార్ చారి, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



### డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సిపిఎం

**వలిగొండ, మే 17 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో వ్యాప్తంగా ఐకెపి సింగల్ విండో కేంద్రాల్లో లారీల కొరత గన్ని బ్యాగుల కొరతతో నిలిచిపోయిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రైతులు మార్కెట్లో ధాన్యం పోసి నెలలు గడుస్తున్న లారీల కొరత గన్ని బ్యాగుల కొరత వల్ల కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడం, అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి లారీల కొరత గన్ని బ్యాగుల కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా మూసీ పరివాహక ప్రాంతంలో రైతులు పండించిన ధాన్యానికి 'ఏ గ్రేడ్' కిందనే కొనుగోలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసే పరిస్థితులు నెలకొన్నాయని వెంటనే టార్పాలిన్ కవర్లను మార్కెట్లలో రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సిపిఎం మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,మండల నాయకులు కందగట్ల సాయి రెడ్డి, వేముల లక్ష్మయ్య,వేముల నాగరాజులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు

### కార్పొరేటర్ బన్నాల



**చిలుకానగర్, మే 17 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని సాయిరాం నగర్, గణేష్ నగర్ కాలనీలో సీవరేజ్ పైప్ లైన్ పనులను కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత శు క్రవారం వాటర్ వర్క్స్ ఏజీఎం సత్యనారాయణతో పలు కాలనీలో పర్యటించి జరుగుతున్న సివరేజ్ పనులను పర్యవేక్షించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ గీత మాట్లాడుతూ ఎన్నికల కారణంగా ఆలస్యమైన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని వచ్చే వర్షాకాలం కల్లా ఎటువంటి ఇబ్బందులు ప్రజలకు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా కాంట్రాక్టర్ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు దగ్గరుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఏదుల కొండల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్ బాణాల నారాయణరెడ్డి సదానంద చారి రాజమౌళి, శ్యామ్ బాలు, సాయిరాం నగర్, గణేష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర్లు గుప్త సీతారామ చారి, అశోక్ రెడ్డి, మల్లారెడ్డి, నరసింహ యాదయ్య బుచ్చిరెడ్డి, జగదీష్, సుధాకరరెడ్డి, ఇందిరా, పుష, పద్మ ,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల ఎదుట వాహనాలు నిలుప వద్దు

### గోకవరం ఎస్ఐ నాగరాజు




**గోకవరం, మే 17 (నిఘా న్యూస్):** మండల కేంద్రానికి ఏజెన్సీముఖ ద్వారమైన గోకవరంలో ట్రాఫిక్ నియంత్రణకు గోకవరం పోలీస్ ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు తగిన చర్యలు చేపట్టారు. గోకవరంలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులు ఎదురుగా ఎటువంటి అడ్వర్టైజ్మెంట్ బోర్డులు పెట్టరాదని, అంతేకాకుండా షాపులు ఎదురుగా ఎటువంటి వాహనాలు నిలుప రాదని పోలీసులు షాపు యజమానులను హెచ్చరించారు. ఈ నిబంధనలు అతిక్రమిస్తే షాప్ యజమానులపై తగిన చర్యలు తీసుకుంటామని పోలీస్ ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## గుర్తుతెలియని మహిళ మృత దేహం



**శ్రీకాకుళం, మే 17 (నిఘా న్యూస్):** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజక వర్గం సీతంపేట మండలం పులిపుట్టి గ్రామ సమీపంలోని ఎర్ర చెరువు వద్ద ఓ వివాహిత మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు.వివాహిత వయసు సుమారు 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని, మృతి చెందిన మహిళ శరీరంపై కత్తిగాట్లు ఉన్నాయని, మహిళ ఎవరు అన్నది తెలియదని పోలీసులు చెబుతున్నారు. మృతి చెందిన మహిళ కోసం ఆరా తీస్తున్నామని, మృతురాలు ఎవరికైనా తెలిసినట్లయితే ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలని పోలీసులు చెబుతున్నారు. మృతి చెందిన మహిళ ఆచూకీ తెలిసినవారు సంబంధిత పోలీసులకు తెలియజేయాలని పోలీసులు చెబుతున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న డిఎస్పి కృష్ణారావు, సిఐ చంద్రమౌళి, ఘటనా స్థలంను పరిశీలించారు. క్లూస్ టీం, పోలీస్ సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**హబ్సిగూడ, మే 17 (నిఘా న్యూస్):** శాఖ పరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 18 వ తేదీ శనివారం హబ్సిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంత రాయం కలుగుతుందని హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏ ఏ ఈ ఎన్ రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి సిసిఎంబి ఫీడర్ పరిధిలో ఉదయం 6:30 గంటల నుండి 7 గంటల వరకు భవాని నగర్ స్ట్రీట్ నెంబర్ 1 నుండి 3 వరకు, వీఎస్టీ కాలనీ, రాజీవ్ నగర్, హెచ్ఎంటి నగర్ రోడ్ నెంబర్ -1 లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే 11 కె.వి హబ్సిగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 7 గంటల నుండి 7:30 గంటల వరకు హబ్సిగూడ సీట్ నెంబర్ 3 నుండి 7 వరకు కాకతీయ నగర్ పార్కు ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. 11 కె.వి హెచ్ఎం టి నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 7:30 గంటల నుండి 8 గంటల వరకు హెచ్ఎంటి నగర్ స్ట్రీట్ నెంబర్ 2 నుండి 12 వరకు, బాపూజీ నగర్, నాచారం మెయిన్ రోడ్డు ప్రాంతంలో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఏ ఈ ఎన్ రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ప్రశ్నించే గొంతుక..

### తీన్మార్ మల్లన్నను గెలిపించుకుందాం



**వలిగొండ, మే 17 (నిఘా న్యూస్):** ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాల్సిన అవసరం నిరుద్యోగులకు ఉంది అని జిల్లా కాంగ్రెస్ నాయకులు పాలకూర్ల వెంకటేశం అన్నారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒంటరిగా పోరాడి గత ప్రభుత్వానికి చుక్కలు చూపించి. రెండో స్థానంలో నిలిచిన మల్లన్న అతని పోరాట స్ఫూర్తిని గ్రహించి కాంగ్రెస్ పార్టీ అతనికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. ప్రశ్నించే గొంతు ఎంతైనా మనకు అవసరం కాబట్టి ఓ మేధావులారా విద్యావంతుల్లారా ఆలోచించి మీ విలువైన ఓటు తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని కోరారు.



అంబర్ పేట శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్ నియోజకవర్గంలోని వివిధ దేవాలయాలలో పనిచేస్తున్న 11 మంది పురోహితులకు ప్రతినెల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ప్రతినెల ఒకొక్కరికీ రూ. 5 వేల చొప్పున చొప్పున వారికి ఆర్థిక సహాయం అందిస్తూ మానవతను చాటుకుంటున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బ్రాహ్మణులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు.

-గోల్నాక మే 17(నిఘా న్యూస్):

## సమస్యల పరిష్కారానికి కృషి

### ఉప్పల్ కాంగ్రెస్ ఇన్ చార్జ్ పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, మే 17 (నిఘా న్యూస్):** ప్రజా దర్బార్ లో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నియోజ కవర్గంలోని పలు కాలనీల, బస్తీల ప్రజలు తమ సమస్యలను పరమే శ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు దూషికి తీసుకెళ్లి పరిష్కరించాలని పరమేశ్వర్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. ప్రజాదర్బార్ లో ఇచ్చిన విజ్ఞప్తులు పరిష్కారం అవుతున్నందునే సమస్యలను తన దృష్టికి తీసుకువస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

## స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ శాతం పెంచాలి

### దళిత రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు గంధం సుమన్ మాదిగ



**వనపర్తి, మే 17 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులకు జరిగే ఎన్నికల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా రాజ్యాంగ సవరణ ద్వారా రిజర్వేషన్ శాతం పెంచాలని దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన రిజర్వేషన్ల పెంపుపై వనపర్తి తాహసిల్దార్ నాగరాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి పెరిగిన జనాభాకు అనుగుణంగా రాజ్యాంగ సవరణ ద్వారా రిజర్వేషన్ శాతం పెంచాల్సి ఉందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబీసీ వర్గాల ప్రజలకు జనాభా ప్రకారం రిజర్వేషన్ పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వచ్చే ఎన్నికల్లో యువతకు అవకాశం కల్పించే విధంగా అదనంగా రిజర్వేషన్ పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.


## భక్తులకు ప్రసాదంగా మామిడి పళ్ళు

### విశ్వ హిందూ, రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల



**గోకవరం, మే 17 (నిఘా న్యూస్):** వైశాఖ మాసం సందర్భంగా స్థానిక దేవి చౌక్ లో శ్రీ కనక దుర్గమ్మ ఆలయం లో భక్తులకు మామిడి పళ్ళను ప్రసాదంగా వితరణ చేసినట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా ప్రతి శుక్రవారం స్థానిక దేవి చౌక్ లో వెలిసిన శ్రీ కనక దుర్గ అమ్మ వారి ఆలయం లో 1016 మామిడి పళ్ళను ప్రసాదంగా భక్తులకు అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా శ్రీ కనక దుర్గ అమ్మ వారి కిరీటం నిమిత్తం 11 లక్షలు రూపాయలు విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్నదొర, వరసాల ప్రసాద్, వల్లూరి జగన్నాధరావు శర్మ, దేవిచౌక్ సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**కారేపల్లి, మే 17 (నిఘా న్యూస్):** సింగరేణి మండలం కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఖమ్మం కమిషనర్ సి పి సునీల్ దత్ ఆదేశాల ప్రకారం కారేపల్లి ఎస్సై రాజారామ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహనసదస్సు కలిగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేటి కంప్యూటర్ దారంలో సైబర్ నేరగాళ్లు ఎక్కువయ్యారని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మొబైల్ ఓటీపీల ద్వారా, బ్యాంకు ఖాతా ద్వారా, మొబైల్ ఫోన్ హ్యాంగ్ చేయడం, పిల్లల అశ్లీల చిత్రాలను అభ్యర్థించడం జరుగుతుందని వాటి పట్ల అప్రమత్తంగా ఉంటూ నేరగాళ్ల వలలో పడ్డట్లయితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజా రామ్, సిబ్బంది రాజేందర్, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



**భువనగిరి, మే 17 (నిఘా న్యూస్):** రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి అధ్యక్షతన భువనగిరి పార్లమెంట్, నియోజకవర్గం వ్యాప్తంగా ఏడు నియోజకవర్గ లో ఉన్న యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఉన్న వారు. మన కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వరంగల్, నల్లగొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి ఒక్క ఓటర్‌ని పట్టభద్రులను కలిసి ప్రచారం చేయవలసిందిగా భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వెలిమినేటి సురేష్ యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల్లో చేసిన ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టారు అదేవిధంగా ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా పేదలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు కోసం ఎన్నో న్యాయ పోరాటాలు చేశాడు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కివేయాలని ప్రయత్నంలో భాగంగా మల్లన్నను జైల్ పాలు చేయడం జరిగింది. కాబట్టి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పట్టబద్రులు ప్రచారంలో పాల్గొని తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఒంటరి మహిళలకు న్యాయ సహాయం

### సయోధ్య హెూమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్స్



**గోల్నాక, మే 17 (నిఘా న్యూస్):** సయోధ్య హెూమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు శుక్రవారం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. గోల్నాక గంగానగర్, తులసీ రామ్ నగర్, పోచమ్మగుడి, జెట్టి నగర్ అంగన్వాడీ కేంద్రాలలో జరిగిన కార్యక్రమంలో సయోధ్య హెూమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వేములపాటి మృదుల, అంగన్వాడి సూపర్వైజర్ శారదలు పాల్గొని ఒంటరి మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ మృదుల మాట్లాడుతూ సయోధ్య హెూమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అమెజాన్, డొనేట్ కాట్ లా సహకారంతో వందమంది ఒంటరి మహిళలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఎవరూ లేని పేద మహిళలను ఆదుకోవడమే లక్ష్యంగా తమ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో గోల్నాక కమలానగర్, మేడ్చల్ లో మహిళల కోసం షెల్టర్ హెూమ్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఒంటరి మహిళలు, గృహహింసకు గురైన మహిళలకు పునరావాసం, ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఉచిత న్యాయ సలహాలు అందించడమే కాకుండా, ప్రభుత్వ పథకాలు అందే దిశగా తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ శారద మాట్లాడుతూ ఒంటరి మహిళలను ఆదుకోవడానికి సయోధ్య హెూమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోషకరమన్నారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా పేద ఒంటరి మహిళలను గుర్తించి వారికి నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఒక్కొక్కరికి ఐదు కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో గుండు పప్పు, 2 కిలోల గోధుమపిండి, పసుపు, కారం ఉప్పు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి, సరళ, ఉమాదేవి, సలోని, షెల్టర్ హెూమ్ ఇంచార్జ్ సంయుక్త, శైలజ, ఆశా వర్కర్ నస్రీన్, కమిటీ మెంబర్ స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామిఆరాధన మహెూత్సవాలు

### యజ్ఞ కమిటీ అధ్యక్షులు ఉప్పోజి బలవంత చారి



**ఉప్పల్, మే 17 (నిఘా న్యూస్):** శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331 వ ఆరాధన మహెూత్సవాలు అంగరంగ వైభవంగా శ్రీ విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరభవన ప్రాంగణం ఉప్పల్ భగత్ లో ఉప్పోజి బలవంత చారి అధ్యక్షతన విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మగౌరవ భావన ట్రస్ట్ చైర్మెన్ లాలుకోట వెంకటాచారి చిట్టనోజు ఉపేంద్ర చారి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి కుందారం గణేష్ చారి, జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శ్రీకాంతేంద్ర స్వామి పీఠాధిపతులు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యజ్ఞ కమిటీ అధ్యక్షులు బలవంతం చారి, ప్రధాన కార్యదర్శి సుంకోజు పోతులూరి చారి సలహాదారులు ఎర్రోజు వేణుగోపాల్, పులిగిల్ల శ్రీనివాస్ చారి, దానకర్ణ చారి, దేవరకొండ వీరా చారి ఉటుకూరి కిషన్ చారి, ఉపాధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి, రాళ్ల బండి విష్ణు చారి, గుంటోజు బీష్మ చారి, తంగళ్ళపల్లి నరసింహ చారి, స్వర్ణ కార సంఘం అధ్యక్షులు ఇంజమూరి రాఘవాచారి, సుంకోజు రమేష్ చారి, పడకంటి బ్రహ్మ చారి, పసునూరి బిక్షపతి చారి, జంగా చారి, కొండొజు ఆంజనేయులు, భీష్మ చారి, పెద్దపల్లి బ్రహ్మచారి యజ్ఞ కమిటీ ప్రచార కార్యదర్శి వెలకుర్తి చంద్రశేఖరా చారి, బోల్లోజు శ్రీనివాస్ చారి, బ్రహ్మ చారి, పుసల బ్రహ్మ చారి, మేడోజు రామరాచారి, దొంతోజు సోమా చారి, పర్వతం శ్రీనివాస్ చారి, రాజ మల్లేశ్ చారి, అనంతపురం నరేష్ చారి, మునిగంటి బ్రహ్మ చారి, బాచుపల్లి రమేష్ చారి, చోల్లేటి శ్రీనివాస్ చారి, చెన్నోజు వీరా చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లలోకి ప్రవేశించిన మురికి నీరు

### కాలనీలో పర్యటించిన మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



**మల్కాజిగిరి, మే 17 (నిఘాన్యూస్):** భారీ వర్షానికి మల్కాజిగిరి డివిజన్‌లోని పలు కాలనీలలో వరద బురద నీరు ఇళ్ళ మధ్యన చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా రు. సమాచారం తెలుసు కున్న మల్కాజిగిరి డివి జన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగధీష్ గౌడ్ శుక్ర వారం డివిజన్ పరిధిలోని బాల సరస్వతినగర్ లో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ప్రధాన డ్రైనేజీ నాలా రిటైనింగ్ వాల్ కూలి పోవడంతో డ్రైనేజీ సిల్ట్, మురుగు నీరు కాలనీలోని ఇండ్లలో కి ప్రవేశించింది. వెంటనే ఆయన సమస్యలను మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం జిహెచ్ఎంసి, జలమండలి అధికారులు సిబ్బంది వచ్చి వీధులలో చేరిన మురుగు నీరును తొల గించి, పరిశుభ్రం చేశారు. తాత్కాలికంగా ఇసుక సంచులు తీసుకుని వచ్చి ప్రహరి నిర్మాణ పనులు చేపట్టారు. కాలనీలో నెల కొన్న సమస్యలపై తక్ష ణమే స్పందించి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ అధికారులు సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రవీణ్ కుమార్, బాబు, ప్రవీణ్, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నీలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

### కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి




**సిద్దిపేట, మే 17 (నిఘా న్యూస్):** అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి నర్సింహారెడ్డి మాట్లాడారు. మాట ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు పదిహేను లోపు రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంను ఎప్పటికప్పుడు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అకాల వర్షాల కురుస్తున్న వేళ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. వచ్చే వర్షాకాలం పంటకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు చేపట్టారన్నారు. అలాగే రైతులకు అవసరమయ్యే ఎరువులు అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు కొడారి మల్లారెడ్డి, చెంది సత్యనారాయణ, ఖాతా రాజిరెడ్డి, మార్క చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేట, మే 17 (నిఘా న్యూస్):** తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్ అన్నారు. శుక్రవారం ఊట్కూరు మండలం కృష్ణాపురం, చిన్నపొర్ల గ్రామపంచాయతీ పరిధిలో నర్సరిని, సిగ్రిగేషన్ షేడ్ తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను తనిఖీ చేశారు. అలాగే ధన్వాడ మండలం కొండారెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధి అమ్మ ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసి పనులు పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## స్ట్రాంగ్ రూమ్స్ భద్రతను పరిశీలించిన సీపీ




**ఖమ్మం, మే 17 (నిఘా న్యూస్):** ఈవీఎం యంత్రాలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల భద్రతను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాల భవనంలో ఈవీఎం యంత్రాలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్స్ నలువైపులా కేంద్ర పోలీస్ బలగాలు, జిల్లా ఆర్మ్ డ్ పోలీస్, సివిల్ పోలీసులతో మూడంచెల భద్రతతో పాటు నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణలో పటిష్టమైన రక్షణ వుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు కూడా తావు లేకుండా పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సిఐ రాజిరెడ్డి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**కారేపల్లి, మే 17 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోనే కారేపల్లి క్రాస్ రోడ్ చెందిన గుడ్ మార్నింగ్ గ్రూప్ సభ్యులు శుక్రవారం మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. విశ్వనాథ్ పల్లి గ్రామానికి చెందిన విసనపల్లి వెంకటేష్, సౌజన్య దంపతుల ఏడు నెలల చిన్నారి అన్యన్య ఆకస్మిక మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రూప్ సభ్యులు దహన సంస్కారాల నిమిత్తం కొంత ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చింత లక్ష్మి కుటుంబానికి క్వింట బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు వడ్డే వెంకటయ్య, పుచ్చకాయల శ్రీనివాసరావు, చెప్పులపల్లి వెంకన్న, గుజ్జర్లపూడి రాకేష్, హైమద్ పాషా బాబూజీ, పాముల సురేష్, హట్కర్ నెహ్రూ, భద్రం నరేష్, మోహన్ ఉపేంద్ర చారి వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోలియం ఉత్పత్తుల నిలువపై ప్రజాభిప్రాయం

### మున్సిపల్ కమిషనర్ రాములు




**మేడ్చల్, మే 17 (నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని బాసిరేగడి, జ్ఞానాపూర్ గ్రామాల శివారులోని సర్వే నంబర్ 480లో సాయి ఇండస్ట్రీస్ కంపెనీకి చెందిన పెట్రోలియం ఉత్పత్తుల నుభద్రపరచుట కైప్రజాభిప్రాయసేకరణను చేపడుతున్నట్లుగా మున్సిపల్ కమిషనర్ రాములు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కాగా ఇట్టి స్థలంలో క్లాసిఫార్నస్ ఆయిల్ 50 కే ఎల్ 3కంటైనర్ల చొప్పున మొత్తం 150 కె.ఎల్, లైట్ డిజిల్ ఆయిల్, ఫార్మస్ అయిల్ 400 కే.ఎల్ పెట్రోలియం ఉత్పత్తులను నిల్వ చేయనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు.

## అందుబాటులో జీలుగ విత్తనాలు



**గంభీరావుపేట, మే 17 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండల రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కొత్త పెల్లి గ్రామంలో రెండు చోట్ల అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 30 కిలోల బస్తా రూ.1116 ఉంటుందని వివరించారు. జీలుగా విత్తనాలు కావాల్సిన రైతులు సంబంధిత రైతు పట్టా పాస్ బుక్కు ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తీసుకొని వెళ్లి విత్తనాలు పొందాలని క్లస్టర్ ఏఈఓ లు సూచించారు.



శేరిలింగంపల్లి సీనియర్ నేత,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు దీప్తి శ్రీనగర్ షిరిడి సాయి వృద్ధాశ్రయంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు,ఎల్లేష్, రమేష్ రాజేష్ గౌడ్,అశోక్, రవి ముదిరాజ్, శ్రీనివాస్,శ్రీధర్ గౌడ్, బాబు,శివ,నరసింహ, విజయలక్ష్మి జ్యోతి,సుశీల తదితరులు పాల్గొన్నారు.

*-శేరిలింగంపల్లి, మే 17 (నిఘా న్యూస్):*

# జగన్ ఓడితే వైసీపీని మూసేస్తారా..?

## ఎన్డీఏ కూటమి గెలుపు ఖాయం: బోండా ఉమ



**విశాఖపట్నం, మే 17 (నిఘా న్యూస్):** ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుంది అని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమా అన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ విధంగా వస్తుందో కూడా ఏ ఏ ఏజ్ గ్రూప్ ల వారు పోల్ చేశారో కూడా బయటకు వస్తున్నాయి. సర్వే లు వచ్చాక జగన్మోహన్ రెడ్డి నిన్న ఐపాక్ టీం దగ్గరికి వెళ్లి ఒక చిన్న ఓదార్పు యాత్ర చేశారు. ఎన్నికల్లో ఓటమిపాలైతే వైసిపిని మూసేస్తానని జగన్ చెప్పగలడా అలా ప్రకటించాల్సిన బాధ్యత వుంది అన్నారు ఐప్యాక్ ఆఫీస్ లో కోతలు కోశారు వెనుక కూర్చున్న బొత్స మొఖం వాలిపోయివుంది అని ఎద్దేవా చేశారు.ఓటమి ఖాయం అని ఐ ప్యాక్ స్పష్టంగా చెప్పిందని తెలిపారు జగన్ పాలనలో పలానా వర్గం బాగుందని చెప్పుకోగలిగారా అని ప్రశ్నించారు. అన్ని వర్గాలను నాశనం చేసిన జగన్ ప్రభుత్వాన్ని దించడానికి అర్ధ రాత్రి 2 వరకూ ఓటు వేశారని అన్నారు.15 క్రెడిబిలిటీ వున్న సర్వే సంస్థలు చెపుతోంటే ఇంకా మేము అధికారంలోకి వస్తామనడం మూర?త్వమే అని పేర్కొన్నారు లెక్కింపు రోజు వైసిపికి బూత్ ఏజెంట్లు కూడా దొరకని పరిస్థితి వస్తుంది అని అన్నారు. రహస్యంగా ఇచ్చిన జీవోలను ,నోట్ ఫైల్స్ ను ఈ ఆఫీస్ అప్ గ్రేడ్ పేరుతో నాశనం చేస్తున్నారు. అని ఆరోపించారు. దీని వెనకాల కుట్ర ఏంటి, చేసిన దుర్మార్గం అంతా రాబోయే ప్రభుత్వం చూడకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారులను బ్లాక్ మైల్ చేయడం కోసం ఐప్యాక్ సమావేశం పెట్టారు పాత ఫైల్స్ ను ధ్వంసం చేస్తోన్న అంశంపై ఎలక్షన్ కమిషన్ ఫిర్యాదు చేశామని తెలిపారు. పల్నాడు ఎస్పీ, అనంతపురం ఎస్పీలు ఎలా భ్రష్టు పట్టిపోయారో మిగిలినవారు కళ్లు తెరవాలి. వైసిపి జోనల్ ఇన్చార్జ్ లే ఓడిపోతామని చెప్పుతున్నారు జగన్ సింగిల్ డిజిట్ కే పరిమిత మవుతాడని అన్నారు.అందుకే దేశం మొత్తం రాష్ట్రం వైపు చూస్తున్నారు. జూన్ 4 ఫలితాలు అనుకూలంగా రాకపోతే పార్టీని ఏం చేస్తారో చెప్పాలి.జూన్ 9 విశాఖలో ప్రమాణ స్వీకారం చేస్తారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర కి ఏమి చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకున్న మిమ్మల్ని ప్రజలు ఎందుకు గెలిపిస్తారని అనుకుంటారని అన్నారు. 13 నే బుల్లెట్ దిగింది.ఆ గాయం పైకి తెలీడంలేదు. జూన్ 4న తెలుస్తుందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక అరాచకాలు, అవినీతిపై విచారణ చేయిస్తామని అన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమర శెట్టి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి లాడగల కృష్ణ పాల్గొన్నారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఉరిమినప్పుడు చెట్ల కింద ఉండరాదు



**ముస్తాబాద్, మే 17 (నిఘా న్యూస్):** ఉరుములు పిడుగులతో కురుస్తున్న అకాల వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షం పడుతున్న సమయంలో ఎవరు కూడా చెట్ల కిందకు, బయటకు వెళ్లవద్దని చెట్ల మీద పిడుగులు పడే అవకాశం ఎక్కువ ఉంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఎస్సై శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం రోజున అకస్మాత్తుగా పిడుగులు పడడంతో జిల్లాలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారని,వర్షాలు కురుస్తున్న సమయంలో ఎవరు కూడా బయటకు వెళ్లవద్దని ఈదురు గాలులకు విద్యుత్ తీగలు కూడా తెగి మీదపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. అంతేకాక వర్షాల దృష్ట్యా వాగులు, చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉంటాయి కావున చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు,యువత ఎవరూ వెళ్ళొద్దన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం కు డయల్100 సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

## పేదలను ఆదుకోవడమే వైరా గ్రేట్ విజన్ క్లబ్ లక్ష్యం

### డాక్టర్ కాపా మురళి కృష్ణ




**వైరా, మే 17 (నిఘా న్యూస్):** సమాజంలో వెనుకబడిన వర్గాలను, నిరుపేద కుటుంబాలను ఆదుకునే అందుకే వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి అధ్వర్యంలో ఇటీవల అనారోగ్యం కు గురైన వైరా బోడేపూడి కాలనీ కీ చెందిన రాజు నిమ్స్ హాస్పిటల్ లో వైద్యం కోసం అడ్మిట్ అయిన సందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం వైరా గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు, లయన్స్ హార్ట్ అండ్ ఐ ఫౌండేషన్ అద్వర్యం లో 40 వేల సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ గమాట్లాడుతూ లయన్స్ హార్ట్ అండ్ ఐ ఫౌండేషన్ ద్వారా మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ తీగల మోహనరావు సహకారంతో గుండె జబ్బుతో హైదరాబాద్ లో చికిత్స పొందిన వారికి సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, ఆర్సి లగడపాటి ప్రభాకరరావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, పినపాక మాజీ సర్పంచ్ పుల్లంరాజు కృష్ణారావు దాసు రాంరెడ్డి మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఎక్స్ ప్రెస్ రైల్లో జనరల్ బోగీలను పెంచాలి

### రైల్వే అధికారులకు సిపిఐ నేతల వినతి పత్రం



**ఖమ్మం, మే 17 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా తిరుగుతున్న ఎక్స్ప్రెస్, సూపర్ ఫాస్ట్,స్పెషల్ ట్రైన్ లలో ప్రతి రైలుకు ఆరు జనరల్ బోగీలను కేటాయించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఖమ్మం స్టేషన్ మాస్టర్ కు శుక్రవారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎక్స్ప్రెస్ రైళ్లకు జనరల్ బోగీలు లేకపోవడం కారణంగా విద్యార్థులు ఉద్యోగులు చిరు వ్యాపారులు కూలీలు వలస కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వాస్తవానికి ప్రతి రైలు నందు ముందు భాగంలో రెండు ఎనక భాగంలో రెండు జనరల్ బోగీలతో పాటు ఒక ఎస్ ఎల్ ఆర్ భోగి ఉండాల్సి ఉంది.కానీ రైల్వే అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎల్ ఆర్ భోగి ముందు ఒకటి వెనక ఒకటి జనరల్ బోగీలుగా మార్చారన్నారు. రైల్వే శాఖకు ఆదాయం వస్తున్నప్పటికీ జనరల్ బోగీలు పెంచక పోవడం ప్రయాణికులను విస్మరించటమే అన్నారు.సీనియర్ సిటిజన్స్ కు కరోనా సమయంలో తొలగించిన పలు రాయితీలను కూడా ఇంతవరకు పునరుద్ధరించలేదని వెనువెంటనే వాటిని పునరుద్దరించాలని రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందుకున్న రైల్వే అధికారులు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ తాటి వెంకటేశ్వరరావు, పోటు కళావతి,తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు,రావి శివరామకృష్ణ,జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మీనారాయణ, ఇటికాల రామకృష్ణ,తాటి నిర్మల, నంబూరి శంకర్రావు,మేకల రవి,మధిర మండల కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ హత్యలో నిందితుల అరెస్ట్



**తాడ్వాయి, మే 17 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం నాంపల్లి గ్రామ శివారులో నీళ్ల ఒర్రె వద్ద ఈనెల 14వ తేదీన అంగన్వాడీ టీచర్ పైన జరిగిన అత్యాచారం, మర్డర్ కేసులో నిందితులను పోలీసులు పట్టుకోవడం జరిగింది. శుక్రవారం తాడ్వాయి మండలం కాటాపూర్ క్రాస్ వద్ద పసర సర్కిల్ సీఐ.శంకర్ తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ పై తాడ్వాయి వైపు నుండి వస్తున్నటువంటి ఇద్దరు వ్యక్తులు పారిపోవడం కోసం ప్రయత్నించగా పోలీసులు పట్టుకొని విచారించగా భయంతో వణుకుతూ అంగన్వాడి టీచర్ సుజాతను శారీరకంగా అనుభవించి ఆమె పైనున్న బంగారు ఆభరణాలు లాక్కొని ఆమెను హత్య చేసినట్లుగా ఆ నిందితులు తెలిపారని పోలీసులు వెల్లడించారు. ఆ నిందితులు ఏటూరు నాగారం మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన ఆకుదారి రామయ్య, పాగిడి జంపయ్యలుగా పోలీసులు తెలిపారు.కాగా మృతురాలి కొడుకు అయినటువంటి రడం చరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన తాడ్వాయి పోలీసులు విచారణ చేపట్టి పస్రా సీఐ వంగపల్లి శంకర్, తాడ్వాయి ఎస్సై. శ్రీకాంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి సిసి. ఫుటేజీల ఆధారంగా, వారి కాల్ డేటా ఆధారంగా పూర్తి ఆధారాలు సేకరించి నిందితులను పట్టుకోవడం జరిగిందని, మూడు తులాల బంగారు గోపి తాడు పుస్తెలు , మోటార్ సైకిల్ హీరో గ్లామర మృతురాలి బ్యాగు ,బ్యాంకు పాస్ బుక్ లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.నిందితులను పట్టు కోవడంలో బంగారము రికవరీ క్రైమ్ కోసం వాడిన వాహనం, మృతురాలి వస్తువులను సీజ్ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ.వంగపల్లి శంకర్, తాడ్వాయి ఎస్సై.నానిగంటి శ్రీకాంత్ రెడ్డి, ఏఎస్ఐ.చింత నారాయణ, అనుమాండ్ల కిషన్, కానిస్టేబుల్ పూజారి రమేష్, జాజ సాంబయ్య, అప్పాల రమేశ్,గోపు రాజీవ్, కాసగోని రాజేష్ లను డిపార్ట్మెంట్ అభినందించడం జరిగింది.

## రైతన్నలు అధైర్య పడవద్దు ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుంది

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి, మే 17 (నిఘా న్యూస్):** ఓదెల మండలం, కొలనూరు గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఐకేపీ, పి ఎస్ సి ఏ సెంటర్ని సందర్శించి నిన్న కురిసిన వర్షానికి తడిసిన వడ్లను పరిశీలించారు. అలాగే లారీల కొరత లేకుండా చూడాలని, వడ్లు మ్యాచర్ చూసి ఎలాంటి కటింగ్ లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని, వారం రోజుల్లో పూర్తిస్థాయిలో వడ్లను కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు రైతులు ఎవరు అధైర్యపడవద్దు రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీ నగర్ లో అక్రమ నీటి వ్యాపారం



## ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు

**అల్వాల్, మే 17 (నిఘా న్యూస్):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఎంజీ నగర్ లో అక్రమ నీటి వ్యాపారాన్ని అరికట్టాలని స్థానికులు కోరారు. శుక్రవారం కాలనీ వాసులు, అల్వాల్ ఎమ్మా ర్వో విజయ్ కుమార్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఎంజీ నగర్ లో మోహన్ యాదవ్ తన ఇంటిలో ఆరున్నర అంగుళాల బోర్లు మూడు వేసి, అక్రమంగా నీటి వ్యాపారం చేస్తున్నాడని తెలిపారు. సంవత్సరం కిందట వాటిని పరిశీలించిన మ అధికారులు ఒక్క బోరు మినహా, మిగిలిన బోర్లకు సీల్ వేశారని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ అప్పటి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాలనీ వాసులకు బాసటగా నిలిచారని చెప్పారు. అయితే, మోహన్ యాదవ్ మళ్లీ ఇప్పుడు వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి నీటి వ్యాపారం చేయడం వల్ల కాలనీలోని ఇళ్లల్లో బోర్లు ఎండిపోతున్నాయని, అందరికీ నీటి కష్టాలు మొదలైనాయని తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా ఆరు అంగుళాల బోర్లు వేసి నీటి వ్యాపారం చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. తక్షణమే, మోహన్ యాదవ్ ఇంటిలోని బోర్లకు సీలు వేసి కాలనీలో నీటి కష్టా లు తీర్చాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నరహరి నరేష్, శీను, రాజయ్య, చారి, శ్రీను చిన్నయ్య, కృష్ణ లక్ష్మీ బాయి, పద్మ,నరసమ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఖిలావనపర్తిలో నరసింహుని బ్రహ్మోత్సవాలు



**ధర్మపురి, మే 17 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి.మొదటి రోజు ఆలయంలో దివ్య ప్రబంధ పారాయణం,తొళక్కము తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ ఈఓ కాంతారెడ్డి,ఆలయ చైర్మన్ హన్మాన్ సింగ్ తెలిపారు. ఈ నెల 19న స్వామివారి కళ్యాణం, 24న రథోత్సవం (జాతర) నిర్వహించనున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఈవో కాంతారెడ్డి, చైర్మన్ హనుమాన్ సింగ్ తెలిపారు.

# కుష్టు వ్యాధిపై సమగ్ర సర్వే..



## మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అనూష

**తాండూరు, మే 17 (నిఘా న్యూస్):** ఇంటింటి కుష్టు వ్యాధి సర్వే ఫలితాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని యాలాల మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ అనూష వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, జిల్లా కుష్టు వ్యాధి నియంత్రణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్, జిల్లా లెప్రసీ అధికారి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వైద్య బృందం గత నాలుగు నెలల క్రితం యాలాల మండల పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇంటింటి కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొత్తం 40 మంది లక్షణాలు కలిగినవారికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని వివరించారు. జిల్లా లెప్రసి అధికారి ఈశ్వరయ్య శుక్రవారం యాలాల మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రికి సందర్శించడం జరిగిందని పేర్కొన్నారు. అయితే రెండు ఆరోగ్య ఉప కేంద్రాల నుండి 15 మంది లక్షణాలు ఉన్నవారికి తిరిగి పరీక్షలు నిర్వహించగా ఇద్దరికీ కుష్టు వ్యాధి నిర్ధారణ అయినట్లు వారు గుర్తించడం జరిగిందని తెలిపారు. వారికి నాణ్యమైన మాత్రలు అందించి, క్రమం తప్పకుండా మాత్రలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యాధి పూర్తిగా నయం అవుతుందని జిల్లా లెప్రసి అధికారి ఈశ్వరయ్య వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటి కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమం నిర్వహించినప్పుడు కుష్టు వ్యాధి లక్షణాలు కలిగిన వారు వైద్య బృందానికి సహకరించి, కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ చంద్రశేఖర్, పీ.హెచ్.ఎన్ విజయ సుశీల, క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ అధికారిణి శోభారాణి, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖలో ఈవీఎం స్ట్రాంగ్ రూముల తనిఖీ



**విశాఖపట్నం, మే 17 (నిఘా న్యూస్):** రోజువారీ తనిఖీలో భాగంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున శుక్రవారం రెండో రోజు పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఇతర అధికారులతో కలిసి తనిఖీ చేశారు. అక్కడ భద్రతాపరమైన చర్యలను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. విధుల నిమిత్తం కేటాయించి అన్ని విభాగాల అధికారులు, పోలీస్ సిబ్బంది విధి నిర్వహణపై ఆరా తీశారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల తలుపులకు వేసిన సీళ్లను నిశితంగా పరిశీలించారు. అధికారులు, పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. వివిధ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములను పరిశీలించిన అనంతరం జిల్లా ఎన్నికల అధికారి ఆయా లాగ్ బుక్స్ లో సంతకాలు చేశారు. ఆయన వెంట వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సన్నాహక సమావేశం



**వరంగల్, మే 17 (నిఘా న్యూస్):** వరంగల్ లో బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్త అధ్యక్షతన, వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సమావేశంలో ముఖ్య అధితిగా విచ్చేసిన కామారెడ్డి శాసనసభ్యులు కాటపల్లి వెంకటరమణ రెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 27 న జరగబోయే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓటింగ్ లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలు, జిల్లా నాయకులు అందరు కష్టపడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రభారీలు గంగిడి కృష్ణ రెడ్డి, పి ఎల్ శ్రీనివాస్ కార్యాచరణ గురించి దశ దిశా నిర్దేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎర్రగొల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునరెడ్డి, కాసు శిల్ప, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కందిమల్ల మహేష్, మార్టిన్ లూథర్, మాదాసు రాజు, తాబేటీ వెంకట్, గోకె వెంకట్ మరియు జిల్లా నాయకులు, డివిజన్ ఇన్చార్జిలు, అధ్యక్షులు, బూత్ ఇంచార్జి లు పాల్గొన్నారు.

## మెట్రో రైళ్ల సమయాల్లో మార్పు



**హైదరాబాద్, మే 17 (నిఘా న్యూస్):** హైదరాబాద్ మెట్రో రైలు వేళల్లో అధికారులు మార్పు చేశారు. ఇప్పటి వరకు రాత్రి 11గంటలకు చివరి రైలు ఉండగా.. ఇక నుంచి 11.45గంటలకు చివరి రైలు అందుబాటులో ఉండనుంది. అలాగే ప్రతి సోమవారం ఉదయం 5.30గంటలకే మెట్రో రాకపోకలు మొదలు కానున్నాయి. మిగతా రోజుల్లో సాధారణంగానే ఉదయం 6గంటల నుంచే మెట్రో పరుగులు పెట్టనుంది. పొడిగించిన వేళలు నేటి నుంచే అమల్లోకి వస్తాయని తెలిపారు.

## కేదార్ నాథ్ కు 1.83 లక్షల మంది భక్తులు



**కేదార్ నాథ్ మే 17 (నిఘా న్యూస్):** ఈనెల 10వ తేదీన కేదార్నాథ్ ఆలయం తెరుచుకుంది. అప్పటి నుంచి కేదార్నాథ్ను 1.83 లక్షల మంది యాత్రికులు సందర్శించినట్లు అధికారులు తెలిపారు. దీని కారణంగా భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యిందని వెల్లడించారు. కేదార్నాథ్ యాత్ర సాఫీగా సాగేందుకు దర్శించుకునే వారు తప్పనిసరిగా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు.

## టి ఎక్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 3 కె వాక్‌థాన్




**బంజారా హిల్స్, మే 17 (నిఘా న్యూస్):** వరల్డ్ హైపర్‌టెన్షన్ డే సందర్భంగా టి ఎక్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో హైపర్‌టెన్షన్ పై అవగాహన పెంచేందుకు శుక్రవారం 3 కె వాక్‌థాన్‌ను విజయవంతంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో కార్డియాలజీ బృందం, డాక్టర్ సరత్ చంద్ర, డాక్టర్ సుమీత్ సిన్హా, డాక్టర్ దీపక్ సహా, డాక్టర్ జె.శశి, డాక్టర్ ప్రుధ్వి,డాక్టర్ అవినాష్ దాల్, డాక్టర్ సోహైల్ సయ్యద్, డాక్టర్ చంద్రకాంత్ లు ప్రాముఖ్యతను వివరించి, రక్త పోటు సంబంధిత, దాని అనారోగ్యం గురించి కాపాడుకోవడానికి గాను తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డైరెక్టర్లు డాక్టర్ కీర్తికర్ రెడ్డి, డాక్టర్ దీపక్ రాజు, రవీంద్ర రామిరెడ్డి, మేనేజ్‌మెంట్ సభ్యులు నవ్య , శ్రీకాంత్ వొడ్నాల, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, దాని సజావుగా సాగడానికి కృషి చేశారు. వారి నాయకత్వం లో ఆసుపత్రి కమ్యూనిటీ ఆరోగ్యంపై నిబద్ధతను హైలైట్ చేసింది.టి ఎక్స్ ఆసుపత్రుల సిబ్బంది, గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్‌వారి సహకారం స్థానిక సమాజ సేవకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రభారీ కసిరెడ్డి భాస్కర్ రెడ్డి పిలుపు



**పాలకుర్తి, మే 17 (నిఘా న్యూస్):** వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రభారీ కసిరెడ్డి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా నమ్మిన సిద్ధాంతం కోసం నిస్వార్థంగా కృషి చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపిస్తే మండలిలో నిరుద్యోగుల పక్షాన, విద్యార్థుల పక్షాన, విద్యారంగం పట్ల కొనసాగుతున్న వివక్ష పై ప్రభుత్వం తో కొట్లాడే అవకాశం ఉంటుందని తెలిపారు. మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు విజ్ఞతతో ఆలోచించి ప్రజల పక్షాన నిలబడి కొట్లాడే ప్రశ్నించే గొంతుక అయిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, జిల్లా కార్యదర్శులు మోడపల్లి సోమన్న, సాయిని ఝాన్సీ,గడ్డం నరేందర్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, నవీన్ రెడ్డి, వివిధ మండల అధ్యక్షులు పల్లె కుమార్,దుంపల సంపత్, బొచ్చు సురేష్, వడ్లకొండ రవి, బొమ్మన బోయిన సుధాకర్, ఉపేందర్, సత్తెన్న, బూత్ కోఆర్డినేటర్ లు ముంజాల శ్రీనివాస్, అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటాయించిన లబ్ధిదారులకు.. డబుల్ ఇండ్లు ఇవ్వాలి



### జిల్లా కలెక్టర్ కు సిపిఐ ప్రతినిధి బృందం వినతి పత్రం

**భువనగిరి, మే 17 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘ పరిధిలోని అర్హులైన వారికి డ్రాలో కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రతినిధి వర్గం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించడం జరిగింది. మెమోరాండం సమర్పించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ఐదు సంవత్సరాల క్రితం సుమారు 500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించినారని ఇట్టి ఇండ్ల నిర్మాణం కూడా చాలా సంవత్సరాలకు పూర్తి చేశారు. శాసనసభ ఎన్నికల ముందు లబ్ధిదారుల పేర్లు నిర్ణయించి డ్రా తీసి ఏ గది ఎవరికి కేటాయించాలో నిర్ణయం జరిగింది. అలాట్మెంట్ లెటర్ కూడా పంపిణీ చేశారు కానీ ఇండ్లలోకి లబ్ధిదారులు వెళ్లలేదు నిర్మించిన గదులు పూర్తిగా చెడిపోవుచున్నవి విలువైన సామాగ్రి దొంగిలిస్తున్నారు కిటికీలు గుర్తు తెలియని వారు ధ్వంసం చేస్తున్నారు ఆ ప్రాంతంలో అన్ని రకాలుగా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు గదులు అప్పజెప్పాలి విద్యుత్ డ్రైనేజీలు మంచినీటి సౌకర్యం సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లబ్ధిదారులు ఇంటి అద్దెలు చెల్లించలేక చాలా అవస్థలు పడుతున్నారు వెంటనే అధికారులు గమనించి చొరవ చూపాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబితా సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య సిపిఐ భువనగిరి పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం సిపిఐ పట్టణ నాయకులు చిక్క నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న కాంగ్రెస్

- బిఆర్ఎస్ ప్రభుత్వంలో 26 కోట్లతో 4 లైన్ల రోడ్డు విస్తరణకు శంకుస్థాపన
- కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల కేటాయింపు నిల్
- బిఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్



**మేడిపల్లి, మే 17 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల కేటాయింపులో అలసత్వం వల్లే హెచ్ఎండిఏ నిధులు రూ.26 కొట్లతో చేపట్టిన పీర్జాదిగూడ నుండి పర్వతాపూర్ 4లైన్ల రోడ్డు విస్తరణ పనులు ఆలస్యం అవుతున్నాయని పీర్జాదిగూడ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్ ఆరోపించారు. నగరంలో పెరిగిన జనాభా వాహనదారులకు మెరుగైన రవాణా వ్యవస్థ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్డు విస్తరణ చేపట్టాలనే సంకల్పంతో మేయర్ జక్క వెంకట్ రెడ్డి నేతృత్వంలోని పాలకమండలి రోడ్డు విస్తరణ ఆవశ్యకతను మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను కలిసి వివరించడంతో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణకు హెచ్ఎండిఏ ద్వారా సుమారు రూ.26.32 కోట్లను మంజూరు చేయడంతో పాటు స్వయంగా కేటీఆర్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాన చేసారు. గత ప్రభుత్వంలోనే రోడ్డు విస్తరణ పనులు చకచక మొదలయ్యాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకే రావడంతో పీర్జాదిగూడ పర్వతాపూర్ రోడ్డు విస్తరణ పనులకు బ్రేక్ పడింది. దీనికి ప్రధాన కారణం నిర్మాణ పనులకు అవసరమైన నిధులను విడుదల చేయక పోవడమేనని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. స్థానికంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన రాహిత్యంతో ప్రభుత్వ అలసత్వం తోనే వాహనదారులకు ఇక్కట్లు పడుతుంటే నిధులు విడుదల చేయమని ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సింది పోయి కాంగ్రెస్ నాయకులు అధికారులపై ఒత్తిడి తేవడం హాస్యాస్పదంగా ఉందని ఏద్దేవా చేశారు. రోడ్డు విస్తరణ పనుల వేగవంతంపై పాలకమండలి దృష్టి పీర్జాదిగూడ కమాన్ నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులను పూర్తిచేసే విషయంలో పాలకమండలి కట్టుబడి ఉందని నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకోచ్చే విధంగా కృషి చేస్తామని, ప్రభుత్వం కూడా రోడ్డు విస్తరణకు అవసరమైన నిధులు త్వరగా విడుదల చేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని పీర్జాదిగూడ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్ డిమాండ్ చేశారు. రోడ్డు పనులు పూర్తి అయితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే.. సొంతింటి కల దూరమైనట్లే..!

### తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు



**ఉప్పల్, మే 17 (నిఘా న్యూస్):** ప్రభుత్వం ఆదాయం పెంచుకోవడం కోసం రిజిస్ట్రేషన్ చార్జీలు ప్రభుత్వం పెంచితే పేద మధ్య తరగతి ప్రజలను సొంతింటి కలకు దూరం చేసినట్లు అవుతుందని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారగోని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదాయం కోసం రిజిస్ట్రేషన్ చార్జీలు భూమిల విలువ పెంచాలని నిర్ణయించడం పట్ల ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ భూముల మార్కెట్ విలువకు క్రయ విక్రయ ధరలకు మధ్య బారీ వ్యత్యాసం వున్నది వాస్తవం, మార్కెట్ విలువ రెట్టింపు చేసి స్టాంపు డ్యూటీ ప్రస్తుతం 7.5 శాతం వున్నది దానిని 3 శాతం కు తగ్గించాలి కొనుగోలు దారులకు అమ్మకం దారులకు సౌకర్యంగా వుంటుంది, కేవలం మార్కెట్ విలువ పెంచి స్టాంపు డ్యూటీ 7.5 శాతం వుంచితే రిజిస్ట్రేషన్ చార్జీలు కొనుగోలు దారులకు భారం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చార్జీలతో బాటు ఎల్ ఆర్ ఎస్ చార్జీలను కలుపు కుంటే లక్షల్లో చెల్లించాల్సి వస్తోందని, మార్కెట్ విలువ పెంచిన ఎల్ ఆర్ ఎస్ చార్జీలు పెరగకుండా ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మార్కెట్ విలువకు ఎల్ ఆర్ ఎస్ కు లింకు వుంటుంది. మార్కెట్ విలువ పైననే ఎల్ ఆర్ ఎస్ చార్జీలు వసూల్ చేస్తారని స్పష్టం చేశారు. తెలంగాణలో 142 సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లు వుంటే అందులో 100 కు పైగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లు అద్దె బవనాలలోనే వున్నాయి, అవికూడా అరకొర వసతులతో వున్నాయి మంచినీటి సౌకర్యం కూర్చోవడానికి కుర్చీలు కూడా సరిపోను వుండవని వెల్లడించారు.ముఖ్య మంత్రి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లకు సొంత భవనాలు కట్టాలనే నిర్ణయం హర్షించ దగినదని,ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నిర్మాణానికి ఉప్పల్ బాగయత్ లో స్థలం కేటాయించి సంవత్సరాలు గడుస్తున్న నిర్మాణానికి నోచు కోలేదని ప్రస్తుతం కెసిఆర్ నగర్ లో అద్దె భవనానికి నెలకు లక్ష ఎనబై వేలు చెల్లిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### కుక్కలు అడ్డు రావడంతో ఘటన

### నర్మాల గ్రామంలో విషాద ఛాయలు



**గంభీరావుపేట, మే 17 (నిఘా న్యూస్):** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన కర్రోళ్ల రాజు(38) ద్విచక్ర వాహనంపై గురువారం రాత్రి ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్ల పేట గ్రామానికి సమీపంలో కుక్కలు అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పొలం మడిలో పడిపోయాడు. రాత్రి సమయంలో ప్రమాదం జరగడం వలన ఎవరు చూడకపోవడంతో ఉదయం స్థానికులు చూసేసరికి ప్రాణాలు కోల్పోయాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు రాజుకు భార్య లక్ష్మి కూతురు వైష్ణవి లు ఉన్నారు. మృతుడు రాజు గంభీరావుపేట మండల బివిస్పి మండల అధ్యక్షుడిగా పనిచేశాడు. కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. యువ నాయకుడిని కోల్పోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వేమూరి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం




**మధిర, మే 17 (నిఘా న్యూస్):** శ్రీ వేణుగోపాల స్వామి గీతా మందిర్ ఆలయ కోశాధికారి వేమూరు సునీల్ శుక్రవారం తన కుమారుడు వేమూరి వంశీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించారు.ముందుగా ఆలయంలోని వంశీకృష్ణ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ,పుట్టినరోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకోకుండా పేదలకు సహాయం చేస్తే అందులో ఉన్న తృప్తి మరెందులోనూ ఉండదన్నారు. వంశీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం చేయడం తనకి ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు కుటుంబ సభ్యులు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు,రమాదేవి, గీతా మందిరం పాలకవర్గం సభ్యులు కళ్యాణ్ సుబ్బారావు,మిరియాల వెంకటేశ్వర్లు, కళ్యాణం లక్ష్మి,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### పాలకుర్తి జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు



**పాలకుర్తి, మే 17 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగాన్ని ఆదు కోవాలని పాలకుర్తి జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పాలకుర్తిలో విలేకరులతో మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగాన్ని ఆదు కోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వలనే వర్షాలకు దాన్యం తడిసిందన్నారు. దీంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసాను వెంటనే రైతుల ఖాతాలోకి వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఎకరాకు రూ.15 వేల చొప్పున ఖాతాల్లోకి జమ చేయాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని, రైతు భరోసా చెల్లించాలని, రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



భారీ వర్షానికి గోల్నాక శాంతినగర్ తొట్టెల బస్తీలో ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఈ మేరకు సమాచారం అందుకున్న జిహెచ్ఎంసి సర్కిల్-16 అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత శుక్రవారం ఉదయం సిబ్బందితో పాటు అక్కడికి చేరుకున్నారు. జిహెచ్ఎంసి సిబ్బంది పూడికతీత పనులు చేపట్టి వరద నీరు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

*-గోల్నాక, మే 17 (నిఘా న్యూస్):*

## అడవిదొంగలపై ఆలస్యంగా చర్యలు

- పోడుతో కోట్లాది వృక్ష సంపద ఖతం
- ఆలస్యంగా మేల్కొన్న అటవీ అధికారులు

**ఆదిలాబాద్,మే17(నిఘా న్యూస్):** ఆదిలాబాద్ టేకు కలపకు ఇతర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉండడంతో స్మగ్లర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. కోట్లాది రూపాయల కలప అ క్రమంగా తరలిపోతుంటే లక్షలాది రూ పాయల అక్రమ కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. జిల్లా నుంచి ప్రతి రోజు లక్షలాది రూపాయల విలువ చేసే టేకు కలప కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాలకు అక్రమంగా తరలిపోతుందన్న విమర్శలు ఉన్నాయి. అధికారుల కన్నుగప్పి స్మగ్లర్లు ఎల్లలు దాటిస్తున్నారు జింక, దుప్పులు, అడవి పంది తదితర వన్యప్రాణులను వేటగాళ్లు హతమార్చి మాంసాన్ని కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో కలప స్మగ్లర్లు, వన్యప్రాణుల వేటగాళ్లు ఎవరూ, వారు ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే విషయాలు అటవీశాఖ అధికారులకు తెలిసినప్పటికీ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంలోని 2 వందల ఎకరాల్లోని కోట్లాది రూపాయల విలువ చేసే టేకు వృక్షాలను గిరిజనులు పోడు వ్యవసాయం పేరిట నరికివేశారు. వందలాది ఎకరాల్లోని వేలాది టేకు వృక్షాలను నరికి అక్రమంగా కలపను ఇతర ప్రాంతాలకు ఇప్పటికే తరలించుకు పోయారు. అటవీ సంపద నాశనం కావడానికి కారకులైన ఆ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అడవుల జిల్లా ఆదిలాబాద్‌ను అందినకాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికే స్మగ్లర్లు అడవులను పూర్తిగా ధ్వంసం చేశారు. వన్యప్రాణుల ను ఇష్టం వచ్చినట్లుగా వేటాడారు. ఆదిలాబాద్ జిల్లా అంటే దట్టమైన దండకారణ్యంతో ఒకప్పుడు అడవుల జిల్లాగా పేరు ఉండేది. ఆకాశాన్ని ముద్దాడే టేకు వృక్షాలతో కనుచూపు మేర పచ్చని చెట్లతో, పక్షుల కిలకిలరావాల, చెంగుచెంగున ఎగిరే జింకలతో అహ్లాదకరంగా ఉండేది. స్మగ్లర్ల, వేటగాళ్ల ధన దాహానికి అటవీశాఖ అధికారుల అవినీతి, అక్రమాలు తోడవడంతో అడవి తల్లి నేలకొరగగా, వన్యప్రాణులు అంతరించిపోయే దుర్భర పరిస్థితి దాపురించింది. కవ్వాల్ అభయారణ్యంతోపాటు జిల్లాలోని ఇతర అటవీ ప్రాంతాల నుంచి టేకుతోపాటు ఇసుక, రాయి, మొరం అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం అంతా కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు తెలిసినప్పటికీ మామూళ్లు తీసుకుని మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అటవీశాఖ చెక్‌పోస్టుల్లోని సిబ్బంది అడవుల నుంచి అక్రమ కలప, ఇసుక, రాయి, వన్యప్రాణుల మాంసాన్ని తరలించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని ఆ వాహనాల నుంచి డబ్బులు తీసుకు ని వదిలిపెట్టడంతోపాటు- ఇతర వాహనాల నుంచి కూడా ఎంతో కొంత ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజర్వు ఫారెస్టులో చెరువుల నిర్మాణాలు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ పెంబి రిజర్వు ఫారెస్టులో చెరువులను నిర్మించారు. జిల్లా విస్తీర్ణంలో ఒకప్పుడు 40 శాతం ఉన్న అడవి ఇప్పుడు చాల తక్కువ శాతంలో ఉంది. అడవిని, కవ్వాల్ అభయారణ్యం నుంచి చిన్న కర్ర కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. గతంతో పోలిస్తే భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డా కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.

## ఎమ్మెల్సీ దండె విఠల్‌కు ఊరట

### హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ,మే17(నిఘా న్యూస్):** బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎమ్మెల్సీగా ఆయన ఎన్నికల చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అత్యున్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను జులైకి వాయిదా వేసింది.ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తరఫున 2022లో దండె విఠల్ ఎన్నికయ్యారు. అయితే ఫోర్జరీ సంతకాలతో తన పేరిట నామినేషన్ ఉపసంహరణ పత్రాలు సమర్పించారని కాంగ్రెస్ అభ్యర్థి పాతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సుదీర్ఘ వాదనల అనంతరం దండె విఠల్ ఎన్నికల చెల్లదని హైకోర్టు ప్రకటించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దండె విఠల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ మేరకు స్టే విధించింది.

## ఇక్ఫాయ్ ఘటనలో కొనసాగుతున్న దర్యాప్తు

### ఘటనపై ఆరా తీస్తున్న పోలీసులు

**హైదరాబాద్,మే17(నిఘా న్యూస్):** ఇక్ఫాయి ఘటనపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. లా విద్యార్థిని లేఖ్య వర్ధిని ఒంటిపై గాయాలపై ఇప్పటికీ స్పష్టత రాని పరిస్థితి. వాష్ రూమ్‌లో ఏం జరిగింది అనేది ఇప్పటికీ సస్పెన్సే. అసలు ఘటన ఎలా జరిగిందనే దానిపై యూనివర్సిటీ అధికాలు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. వేడినీళ్ళ కారణంగానే ఘటన జరిగిందని క్లారిటీ ఇవ్వలేము అంటూనే యాసిడ్ ఎటాక్‌ను యూనివర్సిటీ అధికారులు తోసిపుచ్చారు. గతంలో అనారోగ్య సమస్యలు అని చెబుతూనే... అందుకు గాను ఎటువంటి ఆధారాలు లేవు అంటున్న వైనం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. లేఖ్య వర్ధిని ఘటనపై యూనివర్సిటీ అధికారులు కనీసం పోలీసులకు కూడా ఫిర్యాదు చేయలేదు. ప్రస్తుతం కొత్తపేట ఓమ్ని హాస్పిటల్‌లో లేఖ్య వర్ధిని చికిత్స పొందుతోంది. ఘటనపై క్లూస్ టీమ్స్ చేతిలో ఆధారాలు ఉన్నట్లు తెలుస్తోంది. మొకిలా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మే 15 న సాయంత్రం మా విద్యార్థికి గాయాలు అయ్యాయి. అమ్మాయిపై వేడి నీళ్ళు పడ్డాయి. యాసిడ్ దాడి జరగలేదు. అమ్మాయి శరీరం 40? కాలిపోయింది. విద్యార్థి తిరుపతి కు చెందిన అమ్మాయి. విద్యార్థి యూనివర్సిటీలో ÷నైల్ ఇయర్ లా చదువుతుంది. మే 15 న సాయంత్రం 7:28 గంటలకు సాయంత్రం రూమ్‌లో నుండి బయటికి వచ్చింది. రూమ్ నుంచి బయటికి రాగానే ర్యాష్ వచ్చిందని అమ్మాయి క్లినిక్‌కు వెళ్ళింది. హాస్టల్ రూమ్‌లో సీసీ కెమెరాలు ఉన్నాయి. పోలీసులు ఈ ఘటనపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. కేవలం వేడి నీళ్ళు కారణంగానే అమ్మాయికు గాయాలు' అయ్యాయని వీసీ చెబుతున్నారు.

## భూ తగాదాలో దాడి ఘర్షణలో అన్నదమ్ములు మృతి

**జగిత్యా,మే17(నిఘా న్యూస్):** భూ తగాదాల నేపథ్యంలో జరిగిన గొడవ ఓ కుటుంబంలో విషాదం నింపింది. ఇద్దరు అన్నదమ్ముల కుమారులు మృతి చెందడంతో జగిత్యాల జిల్లా గోపులాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బుగ్గారం మండలం గోపులాపూర్‌కు చెందిన దివిటి శ్రీనివాస్ రెండేళ్ల క్రితం తన ఇంటి పక్కనే మరో ఇంటిని కొనుగోలు చేశాడు. దాని పక్కనే అదే గ్రామానికి చెందిన బుర్రా నవీన్ ఇల్లు కూడా ఉంది. దీంతో ఇంటి రహదారి విషయంలో నవీన్, శ్రీనివాస్‌కు తరచూ గొడవలు జరుగుతున్నాయి. గురువారం రాత్రి శ్రీనివాస్, నవీన్ కుటుంబాల మధ్య చిన్నపాటి గొడవ జరిగి సద్దుమణిగింది. అనంతరం శ్రీనివాస్ తన పెదనాన్న కుమారుడు మహేష్ ఇంటికి వెళ్లాడు. ఇద్దరు మాట్లాడుకుంటుండగా.. నవీన్ కొంతమంది యువకులను తీసుకొచ్చి.. శ్రీనివాస్‌పై దాడి చేశాడు. ఈ ఘటనలో శ్రీనివాస్(36) అక్కడికక్కడే మృతి చెందాడు. అడ్డువచ్చిన మహేష్‌పై కూడా దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతడిని వరంగల్‌లోని ఓ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మహేష్‌కు కుమారుడు, భార్య ఉన్నారు. శ్రీనివాస్ సోదరి మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలాన్ని అదనపు ఎస్పీ వినోద్ కుమార్ పరిశీలించారు.

## అజ్ఞాతంలోకి పిన్నెల్లి బద్రర్స్

### గృహనిర్బంధం నుంచి తప్పించుకున్నట్లు సమాచారం

**మాచర్ల,మే17(నిఘా న్యూస్):** గృహనిర్బంధంలో ఉన్న మాచర్ల వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డితో కలిసి అజ్ఞాతంలోకి వెళ్లారు. ఈనెల 14న మాచర్ల నియోజకవర్గంలో జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో పిన్నెల్లి సోదరులను పోలీసులు గృహనిర్బంధం చేశారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా 144సెక్షన్ విధించారు. గురువారం రాత్రి నుంచి ఎమ్మెల్యే, అతని సోదరుడు అజ్ఞాతంలోకి వెళ్లారు. ఇంటి వద్ద పోలీసులు కాపలా ఉన్నప్పటికీ వారి కళ్లుగప్పి ఎలా వెళ్లారనేదానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రక్షణగా ఉన్న గన్‌మెన్‌లను కూడా వదిలేసి వెళ్లిపోవడం పలు సందేహాలకు తావిస్తోంది. ఎమ్మెల్యే అజ్ఞాతంలోకి వెళ్లిన సమాచారాన్ని ఆయన గన్‌మెన్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి తెలియజేయడంతో ఈవిషయం వెలుగు చూసింది. కారంపూడి ఘటన నేపథ్యంలో పోలీసులు అరెస్టు చేస్తారనే భయంతోనే.. పిన్నెల్లి అజ్ఞాతంలోకి వెళ్లినట్టు తెలుస్తోంది. మరోవైపు.. విశ్రాంతి కోసమే ఆయన హైదరాబాద్ వెళ్లారని వైకాపా నేతలు చెబుతున్నారు.

## ప్రజాస్వామ్యబద్ధ ఎన్నికలు బాబుకు నచ్చవు

### వైసీపీ రాష్ట్ర కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి విమర్శ

**అమరావతి,మే17(నిఘా న్యూస్):** ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలలో పాల్గొనటం చంద్రబాబుకు ఇష్టం లేదని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. రౌడీయిజం చేసి, రిగ్గింగులు చేసి గెలుపొందాలనుకోవటం దారుణమని ఆరోపించారు. అరాచకాలకు వత్తాసు పలికిన ఇద్దరు ఎస్పీలపై సస్పెన్షన్ వేటు పడిందని.. చంద్రబాబు ట్రాప్‌లో పడి పోలీసు అధికారులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. తాడిపత్రిలో పెద్దారెడ్డి ఇంట్లో సీసీకెమెరాలను పోలీసులే పగలకొట్టటం దేనికి సంకేతమంటూ ఆయన ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా చేసే కుట్ర ఎవరు చేశారో తేలాలన్నారు. నరసరావుపేటలో ఎమ్మెల్యే శ్రీనివాస రెడ్డి ఇంటిపై పట్టపగలే దాడి చేశారని.. అక్కడి పోలీసు అధికారుల ప్రోద్బలంతోనే ఈ దాడులు జరిగాయని ఆయన ఆరోపణలు చేశారు. టీడీపీకి మద్దతు ఇచ్చిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జూన్ 4న జగన్ సునామీ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు మీడియా ముందుకు వచ్చి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించిన ఆయన.. వ్యవస్థలను మేనేజ్ చేసే కుట్రలతో చంద్రబాబు బిజీగా ఉన్నారంటూ విమర్శలు గుప్పించారు. పురంధేశ్వరి ఇచ్చిన లిస్టు ప్రకారం పోలీసు అధికారులను మార్చారని.. ఆ మార్చిన చోటే హింస చెలరేగిందంటే అర్థం ఏంటని ప్రశ్నించారు. ఒక కుట్ర ప్రకారమే ఈ అల్లర్లు జరిగాయని లేళ్ల అప్పిరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.

## సంస్కరణల పేరుతో పన్నుల భారం

### ప్రజా సంక్షేమంలో తీరని నిర్లక్ష్యం

**అనంతపురం,మే17(నిఘా న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు సంస్కరణల అమలులో భాగంగా పేద ప్రజలపై పన్నుల భారం మోపి, పేదల నడ్డి విరుస్తున్నాయని పలు ప్రజా సంఘాలు విమర్శించారు. స్థానిక సంస్థలు విధించాల్సిన పన్నులను ప్రభుత్వాలు విధించడం చట్టవిరుద్ధమన్నారు. నీటి, చెత్త పన్నులు పెంచుతూ వీధి కొళాయిలను తీసివేస్తున్నారని, చెత్తను తొలగించేందుకు ప్రయివేటు కంపెనీలకు అప్పజెప్పుతున్నారని, దీని కారణంగా పేదలపై భారం పడుతోందన్నారు. దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమాలు చేసినా స్పందన లేదన్నారు. ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు పొందడం కోసం వారి ఒత్తిడి మేరకు ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని తెలిపారు. పంచాయతీ పాలకులు అరకొరగా సిమెంటు రోడ్లపై చెత్తను ఊడ్చించేసి అభివృద్ధి పనులకు వెచ్చించాల్సిన నిధులను తాము ఊడ్చుకుంటుంటారు. పంచాయతీ పరిధిలో మంజూరైన నిధులతో చేబట్టిన అభివృద్ధి పనులకన్నా ఆ నిధులను పాలకుల సొంత అభివృద్ధికే ఎక్కువ వెచ్చించుకున్నట్లు పంచాయతీలోని గ్రామాలను పరిశీలిస్తే ఎవ్వరికైనా అనుమానాలు రాక మానవు. ఇందుకు అధికారులు కూడా పూర్తి స్థాయిలో సహకరించినట్లు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పంచాయతీ పరిధిలో అభివృద్ధి అంటే గ్రామాల ప్రజలకు నీటి సరఫరాలో లోటు చేయకుండా చర్యలు చేబట్టడం, ప్రతి గ్రామంలోనూ రాత్రివేళల్లో విద్యుత్ స్తంభాలకు బల్బులు వుండే విధంగా చూసుకోవడం.

అన్ని చోట్లా ప్రజలు వీటినే ఆశిస్తారు. పంచాయతీ అభివృద్ధికి అవసరమైన నిధులు పెద్ద ఎత్తున మంజూరైనప్పటికి ఎవ్వరు కూడా పాలకుల్నిగానీ, అధికారుల్ని గాని ప్రశ్నించరు. గ్రామంలోని చేతి పంపులో నీళ్ళు రావడం లేదని మండల పరిషత్ కార్యాలయంలోని అధికారుల దృష్టికి తీసుకెళ్తే పైపులు తక్కువ పడ్డాయని పైపులు వేయడానికి బిల్లులు మంజూరు కావాలంటే సుమారు రెండు మాసాలు పడుతుండటంతో మేమేం చేయలేమని అధికారులు మాట దాట వేస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీలో నిధులున్నప్పటికి వాటి వినియోగం కోసం మంజూరు చేయాలంటే జిల్లా కలెక్టర్ అనుమతి అవసరమని అధికారులు తెలిపారు. కలెక్టర్ గ్రామాలకు అవసరమైన నీటి సరఫరా విషయంలో నిధులను మంజూరు చేసే విషయంలో జాప్యం చేయకుండా వెటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం కానరాని వర్షాల కారణంగా ప్రతి గ్రామంలోని చేతిపంపులు, బోర్లలోని నీళ్ళు అడుగంటి ప్రజలు నీళ్ళ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చాలా బోర్లల్లో నీళ్ళు కొంచెం అడుగంటిన విషయం వాస్తవమైనా కూడా ఆ నీళ్ళు అందడానికి అవసరమైన పైపులు బోర్లల్లో కనిపించడం లేదు.

## సంక్షేమంలో కెసిఆర్ బాటలు వేశారు

### కాంగ్రెస్ ఎందుకు అమలుచేయదు : ఎంపి

**మహబూబాబాద్,మే17(నిఘా న్యూస్):** రైతు సంక్షేమంలో కేవలం కెసిఆర్ మాత్రమే ఆచరించి చూపారని మానుకోట ఎంపీ మాలోత్ కవిత అన్నారు. రైతులకు బోనస్, రుణమాఫీల విషయంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. రైతుల సంక్షేమం కోసం కెసిఆర్ చేపట్టిన పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం లేదన్నారు. రైతులకు అండగా నిలిచేలా పెట్టుబడి పథకం దేశం ఎక్కడైనా అమలు చేస్తున్నారా చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయడం లేదో కాంగ్రెస్ నేతలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు. ప్రతి వర్గానికి చేదోడువాదోడుగా నిలిచేలా పథకాలు అమలు చేసిన కెసిఆర్ మాత్రమే తెలంగాణకు అండగా నిలిచారని అన్నారు. రైతుల కోసం తమ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి వారంతా ఆనందంగా ఉండేలా చేసిందని అన్నారు. నాయకులు తమ స్వలాభం కోసం, స్వార్థం కోసం సిద్ధాంతాలను విస్మరించడం వల్లే బిఆర్‌ఎస్ అధికారం కోల్పోయిందని, మల్లీ ఎంపి ఎన్నికల్లో సత్తా చాటబోతున్నామని స్పష్టం చేశారు. తండాలన్నీ కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎన్నికలు జరిపిన ఘనత కెసిఆర్‌దన్నారు. అడవుల విస్తీర్ణం తగ్గడంతో వర్షాలు సమృద్ధిగా కురువడం లేదన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటే అందరూ మొక్కలు నాటడమే మార్గమని హరితహారం కొనసాగించామని అన్నారు. రైతులు వర్షంపై అధారపడి పంటలు పండిస్తారని వానలు కురవాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని తెలిపారు. మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ సర్కార్ విఫలం

### మంత్రి ఉత్తమ్ వెంటనే రాజీనామా చేయాలి

### బిజెపి ఎమ్మెల్యే ఏలేటి డిమాండ్

**హైదరాబాద్,మే17(నిఘా న్యూస్):** కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేసారు. శుక్రవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ బోగస్ ప్రభుత్వంగా మారిపోయిందని విమర్శలు గుప్పించారు. వడ్లు కొనుగోలులో సీఎం రేవంత్ సర్కార్ విఫలమైందన్నారు. ఎప్పుడు పడిపోతుందో.. తెలియని ప్రభుత్వాన్ని రేవంత్ నడుపు తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. తాము కాంగ్రెస్‌తో కాదు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బీజేపీతో టచ్‌లో ఉన్నారన్నారు. సివిల్ సప్లైల శాఖామంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయించలేని ఉత్తమ్.. మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తమ్‌కు రైతాంగ సమస్యలపై అవగాహన లేదన్నారు.

కోమటిరెడ్డి బ్రదర్స్, జగ్గారెడ్డి మాటలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. వడ్లు కొనుగోలులో రైస్ మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైస్ మిల్లర్లు రైతులను బెదిరించటాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎన్నికలు అయ్యాక.. సన్న బియ్యానికి మాత్రమే రూ.500 బోనస్ ఇస్తామనటం అన్యాయమని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేస్తున్నా ఫలితాలు రావడం లేదన్నారు. గన్నీ బ్యాగుల విషయంలో కావాలని కొరత సృష్టిస్తున్నారని మండిపడ్డారు. వర్షాలతో కల్లాల్లో ధాన్యం కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం టార్పాలిన్ కూడా ఇవ్వలేదని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫసల్ భీమా యోజన కింద విధివిధానాలు తయారు చేసి వానాకాలం పంటకైనా సాయం చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్, మంత్రులకు పాలనపై పట్టు దొరకలేదని వ్యాఖ్యలు చేశారు. మార్కెట్‌లో సీసీ టీవీలు పెడతామన్నారని.. ఎక్కడ పెట్టారని ప్రశ్నించారు. తేమ, తాలు పేరుతో తూకాల్లో తేడాతో రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ మీటింగ్‌కు వ్యవసాయశాఖ మంత్రి పోలేదంటే వీరి పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎంఎస్పీని అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం అంటూ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు వ్యాఖ్యలు చేశారు.

## శ్రీ వరిసాగుపై చైతన్యం రావాలి

### నేటి పరిస్థితులకు ఇదే మేలంటున్న నిపుణులు

**గుంటూరు,మే17(నిఘా న్యూస్):** శ్రీ వరిసాగు యాజమాన్య పద్ధతులపై రైతులుఅవగాహన పెంచుకోవాలని పలువురు వ్యవసాయ వేత్తలు తెలిపారు. శ్రీవరి సాగు నారు నాటడం, విత్తనాలు ఎద జల్లడం రెండు విధాలుగా చేసుకోవచ్చన్నారు. నీటి యాజమన్య పద్ధతులే ప్రధానం అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం శ్రీ వరిసాగు విధానంగా వివరించారు. నత్రజని చాలా తక్కువ మోతాదులో వాడాలని, సేంద్రియ ఎరువులనే వినియోగించాలన్నారు. డెల్టా ప్రాంతంలో నీటి ఎద్దడి తక్కువగా ఉన్నందున, తక్కువ నీటిని వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో శ్రీ వరిసాగు ద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి అలభ్యత కారణంగా ఈ విధానం మంచి ఫలితాలు ఇస్తుందని చెబుతున్నారు. ఈతరహాలో బళ్ళారిలో ఎకరాకు 66బస్తాల దిగుబడి సాధించగా, దుగ్గిరాల మండలం చిలువూరులో 48బస్తాలు, బుర్రిపాలెం రైతు 44బస్తాలు దిగుబడులు సాధించినట్లు వివరించారు. రైతు ప్రయోజనాలకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహన కార్యక్రమాల ఏర్పాటు చేయడం పట్ల, రైతులు నిర్వాహకులను అభినందించారు. నీటి యాజమాన్య పద్ధతులు, సేంద్రియ ఎరువుల వాడకం, వరినాటే సమయంలో మొక్కకు, మొక్కకు మధ్య నిర్దేశించిన దూరం అమలు చేయడం వంటి మెళకువలు పాటించడం ద్వారా శ్రీ వరిసాగులో అధిక దిగుబడులు సాధించొచ్చని వివరించారు. రైతు వ్యవసాయ ప్రయోజనాలకు అద్దంపడుతూ, శ్రీ వరిసాగుకు, ఎన్‌ఆర్‌ఐ పి-003-రవి రకం విత్తనం వినియోగించాలని, నేల చదునుగా ఉండాలన్నారు. పొలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వరి నాట్ల విషయంలో ఒకమొక్క నాటాలని, మొక్కల మధ్య నిర్దేశించిన దూరం పాటించాలన్నారు.

## మెదక్ బిఆర్‌ఎస్ అభ్యర్థిని డిస్‌క్వాలిఫై చేయాలి

### వెంకట్రామి రెడ్డి బహిరంగా డబ్బులు పంచారు

### సిఇవో వికాస్ రాజుకు రఘునందన్ ఫిర్యాదు

**హైదరాబాద్,మే17(నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని డిస్‌క్వాలిఫై చేయాలని బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు సీఈఓకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తెలంగాణ సీఈఓ వికాస్ రాజ్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించాశారు. ఈ ఎన్నికల్లో ఒక్కో ఓటర్‌కు ఆయన రూ. 500లు పంపిణీ చేశారని ఆరోపించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్థానిక పోలీసులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. పోలింగ్ బూత్‌ల వారీగా లెక్కలు కట్టి ఎన్వలప్ కవర్‌లలో ఒక్కో గ్రామానికి డబ్బులు పంపిణీ చేశారని చెప్పారు. 20కి పైగా కార్లు ఉన్నాయని ఫిర్యాదు చేస్తే చేగుంట ఎస్‌ఐ ఒక్క కారును పట్టుకున్నారని.. అందులో డబ్బులు దొరికాయని అన్నారు. సీపీ సిద్దిపేట, ఎస్పీ మెదక్‌కు సరైన ఆధారాలతో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు.ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో హరీష్ రావు, మరో ఆరుగురు ఎమ్మెల్యేలు డబ్బుల పంపిణీ చేశారని ఆరోపించారు. రూ. 84లక్షలు 27 పోలింగ్ బూత్‌లకు పంపిణీ చేసే డబ్బులు ఒక్క కారులో దొరికాయని ఆరోపణలు చేశారు. రూ. 84లక్షల డబ్బులను ఃఖా అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఖాతాలో వేసి డిస్‌క్వాలి÷ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇంకా బీఆర్‌ఎస్ అధికారంలో ఉందని పోలీసులు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఇక్కడ న్యాయం జరగకపోతే ఢిల్లీకి పోయి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

## హైదరాబాద్ వర్షాలపై అప్రమత్తం

### జోనల్ కమిషనర్లతో కమిషనర్ సమీక్ష

**హైదరాబాద్,మే17(నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలపై కమిషనర్ రోనాల్డ్ రాస్ సమీక్ష నిర్వహించారు. గ్రేటర్ పరిధిలోని 6జోన్లకు సంబంధించిన జోనల్ కమిషనర్లతో సమావేశమైన కమిషనర్.. వారి జోన్ లో వాటర్ స్టాగ్నేషన్, ట్రాఫిక్ వంటి అంశాలపై చర్చించారు.వీటిపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా రోడ్డుపై పేరుకుపోతున్న బురదను క్లియర్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు.మరో 5 రోజులపాటు వర్షం కురిసే అవకాశం ఉండడంతో నిరంతరం అలెర్ట్ గా ఉండాలని చెప్పారు. ఎక్కడైన మ్యాన్ హోల్ ఓపెన్ గా కనిపించి.. ఏదైనా ఘటన జరిగితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు . వర్షం పడి, రోడ్లపై నీళ్లు ఆగిన సమయంలో ఇంజనీరింగ్ సిబ్బంది సరిగా ఎందుకు పని చెయ్యడం లేదని కమిషనర్ రోనాల్డ్ రాస్ సీరియస్ అయ్యారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇంజినీరింగ్ సిబ్బంది ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అధికారుల ఉదాసీనతతో వాల్టాకు తూట్లు

### విచ్చలవిడి బోర్ల తవ్వకాలతో అడుగంటిన జలాలు

**నిజామాబాద్, మే17 (నిఘా న్యూస్):** వర్షాభావంతో చాలాచోట్ల ఇష్టం వచ్చినట్లుగా బోర్ల తవ్వకం చేపడు తున్నారు. బోరుబావుల రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ప్రతిబావి యజమానీ 10 రూపాయలను రెవెన్యూ కార్యాయలంలో చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. బోరు తవ్వకం సమంలో సమీపంలోని మరోబోరు, బావికి కనీసం 200మీటర్ల దూరం పాటిం చాలి. కొత్తగా బోరుబావి వేసుకునే రైతు అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా శాస్త్రీయ పద్ధతులను అనుసరించి జియాలాజికల్ అధికారులు సర్వే నిర్వహిస్తారు. అధికారులు సూచించిన ప్రదేశంలో బోరుబావి పడకుంటే రూ.10వేల వరకు బాధిత రైతుకు బీమా సౌకర్యం లభిస్తుంది. అయితే రైతుల్లో నెలకొన్న అవగాహన లోపంతో తమ ఇష్టానుసారంగా బోరుబావులు తవ్వించి ఆర్థికంగా నష్టపోతున్నారు. అధికారుల్లో నెలకొన్న ఉదాసీనత వైఖరిని కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా వాల్టాచట్టం క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. బోరుబావుల తవ్వకం, చెట్లనరికివేత, నదులు, వాగుల నుంచి ఇసుకతీత, తాగునీటి వనరుల కలుషితం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టపడక పోగా, వాల్టా చట్టంలోని నియమనిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. రిగ్గుల రిజిస్ట్రేషన్ బోరుబావులు తవ్వే రిగ్గుల యజమాని రూ.10వేలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ లేకుండా బోరు బావులను తవుతున్న రిగ్గులను అధికారులు సీజ్‌చేయాల్సి ఉంటుంది.

అలాంటి చర్యలేవీ లేకపోవడంతో రిగ్గుల యాజమాన్యాలు తమకు నచ్చిన ప్రదేశంలో బోరుబావి తవ్వకాలు చేపట్టి రైతుల నుంచి వేలాది రూపాయాలు వసూలు చేస్తున్నారు. పర్యావరణం, భూగర్భజలాలు, సహాజవృక్ష సంపద పరిరక్షణ కోసం వాల్టా చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. అమలులో పారదర్శకత కొరవడి ఉల్లంఘన చర్యలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల మధ్య అవగాహన లోపంతో చట్టం ఉల్లంఘనదారులపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వెలువడు తున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టి లో ఉంచుకొని ప్రభుత్వం కొన్ని నియమ నిబంధనలు అందులో పొందుపరిచారు. మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీ-, గ్రామపంచాయతీల పరిధిలో చెట్లను పరిరక్షించి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు రెవెన్యూ, అటవీ శాఖ, గ్రామపంచాయతీ అధికారులు కృషి చేయాలి. ఎవరైనా చెట్ల యజమానిచెట్లను తన అవసరాల కోసం పడ గొట్టాలనుకుంటే అధికారుల నుంచి అనుమతిపొందాలి. చెట్లను నరికివేసిన 30 రోజుల వ్యవధిలో సమీప ప్రదేశంలో రెండు మొక్కలు నాటాల్సి ఉంటుంది. సంబంధిత అధికారులకు అప్పగించిన బాధ్యతలను క్షేత్రస్థాయిలో అమలు చేయకపోవడంతో గ్రామాల్లోని సహజ అటవీ వృక్ష సంపద తగ్గుతున్నది. బొగ్గుబట్టీల వ్యాపారులు గ్రామశివారు భూముల్లోని చెట్లను నరికించి కాల్చడంతో తయారైన బొగ్గాను ఇతరప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సమీపగ్రామాల్లో వాతావరణ కాలుష్యం పెరుగుతున్నది. నీటి కలుషితంపై నియంత్రణ భూగర్భజలాలు కలుషితం కాకుండా నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి.

## అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న బైక్

### ప్రమాదంలో దంపతులతో పాటు బాలుడు మృతి

**సంగారెడ్డిమే17(నిఘా న్యూస్):** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జాతీయ రహదారి 161పై వెళ్తున్న ఓ బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్ ప్రయాణిస్తున్న దంపతులతోపాటు వారి కుమారుడు తీవ్రంగా గాయపడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన రాంసానీ పల్లి సమీపంలో చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృత దేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మరణించిన వారిని.. మద్నూర్ మండలం పెద్ద తాడ్కూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్(35), అతని భార్య సునీత(30), కుమారుడు నాగేష్(07)లుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సహస్ర ఆసుపత్రిలో...

# ప్రాణం ఖరీదు 2.75 లక్షలు

- వైద్యుల నిర్లక్ష్యంతోనే రోగి మృతి..?
- ఆసుపత్రి ముందు రోగి బంధువుల ఆందోళన
- పేరుకే సూపర్ స్పెషాలిటీ అన్ని రోగాలకు ఒక్కరే డాక్టర్






**సంగారెడ్డి, మే 17 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లాల్లో రోజుకో మల్టీ లెవల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు వెలుస్తన్నాయి. జిల్లా వైద్య అధికారి నిలువెత్తు నిర్లక్ష్యం లాలూచీ తనం వల్లే మల్టీ లెవల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు అనుమతులు ఇస్తున్నారు. అందులో సరైన సౌకర్యాలు లేకున్నా, అనుభవం ఉన్న డ్యూటీ డాక్టర్లు లేకున్నా కన్సల్టెంట్ డాక్టర్లుతో ఆసుపత్రులు నడుపుతున్నారు. సహస్ర ఆసుపత్రి యాజమాన్యం కన్సల్టెంట్ డాక్టర్ల ఏర్పాటు చేసుకొని రోగులకు వైద్యం అందిస్తున్నారు. ఏ ఒక్క డాక్టర్ రెగ్యులర్ డ్యూటీలో ఉండరు. రోగులు ఏ రోగం వైద్యం కోసం వచ్చిన అన్నీ రకాల రోగులకు వైద్యం అందిస్తూన్నారు. సహస్ర ఆసుపత్రి యాజమాన్యం. డా.రాజు గౌడ్ అధ్వర్యంలో ఈ ఆసుపత్రి నిర్వ హిస్తున్నారు. వివరాల్లోకి వెళ్ళితే సంగారెడ్డి లోని సహస్ర ఆసుపత్రి వైద్యం కోసం వెళ్ళితే రోగి మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. పట్టణంలోని శివాజీ నాగర్ చెందిన రాములు 40 సంవత్సరాల వయసు లివర్ సమస్య తో బాధపడుతూ ఈ నెల 12వ తేదీన సహస్ర ఆసుపత్రి వైద్యం చేసుకున్నారు. రోగిని అడ్మిట్ చేసుకొని అన్ని రకాల పరీక్షలు చేసి వైద్యం అందించారు. నాలుగు రోజులు వైద్యం అందించి ఆరోగ్యం నిలకడానే ఉందని డిశ్చార్జ్ చేశారు. ఇంటికి వెళ్ళిన తరువాత మళ్ళీ ఆరోగ్యం క్షిని%శీ%చటంతో చికిత్స కోసం మళ్ళీ ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స అందివ్వడం ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యం అందిస్తున్నామని వైద్యులు నమ్మబలికారు. కాసేపటికి రాములు మృతి చెందారని డాక్టర్లు తెలిపారు. రోగి బంధువులు వైద్యుల నిర్లక్షం వల్లే చనిపోయారని ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. ఇప్పుడే బాగున్నారని చెప్పి అప్పుడే ఎలా చనిపోతానని బంధువులు నిలదీశారు. ముమ్మాటికీ వైద్యుల పర్యవేక్షణ లోపమని ఆరోపించారు. రోగికి సంబంధించిన డాక్టర్ లేకున్నా వైద్యం అందించడంతో రోగి చనిపోయారని బంధువులు ఆసుపత్రి యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగి చనిపోతే ఐసియూలో ఎందుకు చేర్చారని వైద్యం అందించిన డాక్టర్ పేరు చెప్పాలని పట్టు పట్టారు. అసుపత్రి సిబ్బంది తలా తొక లేని సమాధానం చెప్పడంతో డాక్టర్ నిర్లక్షం వైద్యం అందించడం వల్లే రాములు చని పోయారని వాదనకు దిగారు. ఆసుపత్రి యాజమాన్యం తప్పించు కొనే ప్రయత్నం చేశారు. ఆసుపత్రి యాజమాన్యం తన మధ్యవర్తి ద్వారా రోగి బంధువులకు సమచారం చేసి ఎలాంటి అల్లర్లు కాకుండా చూడాలని వేకోవడం మొదలు పెట్టారు. బంధువులు ససేమిరా అనడడంతో ఆసుపత్రి యాజమాన్యం రెండు లక్షల 75 వేల నష్ట పరిహారం ఇచ్చి చేతులు దులుపుకొంది.

### ఆసుపత్రి యాజమాన్యం డా.రాజు గౌడ్..

పట్టణంలో శివాజీ నాగర్ వాసీ రాములు ఈ నెల 12 వ తేదీన సహస్ర ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొన్నామని నాలుగు రోజులు వైద్యం అందించిన తరువాత రోగి కోలుకోవడంతో డిచ్చర్జ్ చేశామని తెలిపారు. మళ్ళీ ఆరోగ్యం నిలుకడ లేదనీ రోగి బందువులు తెలుపడంతో మళ్ళీ ఐసిలో వైద్యం అందించడం జరిగిందని తెలిపారు. వైద్యం అందిస్తూన్నా సమయం కార్డియాక్ అరెస్టుతో రోగి చనిపోవడం జరిగిందని తెలిపారు. వైద్యుల పర్యవేక్షణ సక్రమంగానే ఉందని పేర్కొన్నారు.

## బోడుప్పల్ మేయర్ పై అవిశ్వాసం..?



**బోడుప్పల్, మే 17 (నిఘా న్యూస్):** అవిశ్వాసం దిశగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, 21 మంది కార్పొరేటర్లతో బోడుప్పల్ నగర మేయర్ పై అవిశ్వాస తీర్మానాన్ని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు నోటీసు అందజేసిన కార్పొరేటర్లు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ తదుపరి మేయర్ గా తోటకూర అజయ్ యాదవ్ ఎన్నుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. వేగంగా పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## నల్లమల ఎకో టూరిజం.. సమాజానికి మరణ శాసనం

**ప్రాజెక్ట్ ను తక్షణమే నిలిపివేయండి**

**ప్రభుత్వం పునరాలోచన చేయాలి**

**ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి**




**బాగ్‌లింగంపల్లి, మే 17(నిఘా న్యూస్):** ఏకో టూరిజం పేరుతో నల్లమల అడవిని గాయం చేయడం మానుకోవాలని, తక్షణమే ఆ నిర్ణయాన్ని మానుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే అడవులు కుచించుకు పోయి పచ్చదనం కనుమరుగై అనేక సమస్యలు ఎదురవుతున్నా ప్రభుత్వం ఏకో టూరిజం పేరుతో ముందుకు పోవడం పర్యావరణం పట్ల తన నిర్లక్ష్య వైఖరి తెలియజేస్తుందన్నారు. తాజా ప్రభుత్వ నిర్ణయం నల్లమలలో జీవ వైవిధ్యాన్ని కూడా ధ్వంసం చేస్తుందని కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. నిన్నగాక మొన్న కరోనా విపత్తు చూసి కూడా అడవుల మనుగడ నష్టానికి పూనుకోవడం బాధాకరమన్నారు. ఒకపక్క ఐక్య రాజ్యాసమితి పర్యావరణ పరిరక్షణ కోసం మొత్తుకుంటున్నా దానికి భిన్నంగా ప్రభుత్వం ఇలాంటి ఆలోచన చేయడం సామాజిక భద్రత కంటే వ్యాపార దృక్పధం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అంతేగాక ఎన్టి సిఏ (నేషనల్ టైగర్స్ కన్సర్వేషన్ ఆథారిటీ), నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు, జాతీయ పర్యావరణ –అటవీ అనుమతులు లేకుండా, చట్టంలో లొసుగులతో స్థానిక తెగలతో తీర్మాణం చేసుకొని ముందుకు పోవడం ఆశాఖకు పర్యావరణ సమస్యను మరింత జఠిలం చేయడమే అవుతుందని వారు విమర్శించారు. దశాబ్దాలుగా ప్రకృతి పగబడుతున్నా, నల్లమల అడవిలోని సలేశ్వరం ఆలయ భక్తుల పేరుతో సమాజానికి మరణ శాసనాన్ని లిఖించవద్దని ప్రభుత్వానికి, అటవీ శాఖకు విజ్ఞప్తి చేశారు.

## రేపు లక్ష్మీ దేవర బోనాల పండుగ

- వేలాదిగా తరలి రానున్న భక్తులు
- భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం
- ప్రధాన పూజారి ఆవుల లక్ష్మీనారాయణ


ప్రధాన పూజారి ఆవుల లక్ష్మీనారాయణ



**ఏటూరు నాగారం, మే 17 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు గ్రామంలో గల నాయకపోడు ఆరాధ్య దైవమైన శ్రీ లక్ష్మీ దేవత అమ్మవారికి ఆదివారం భక్తుల సమక్షంలో పూజారులు, కులస్తులు ఘనంగా బోనాల పండగ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి దేవత అమ్మవారి( బోడిక) పెద్ది లక్ష్మయ్య, ప్రధాన పూజారి ఆవుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పూర్వం నుండి రొయ్యూరు గ్రామంలో నాయకపోడు కులస్తుల ఆరాధ్య దైవమైన లక్ష్మి దేవతను నిత్యం పూజిస్తూ ఐదేళ్లకోసారి తల్లి విగ్రహం తోపాటు కృష్ణ స్వామి, పోతరాజు, గుర్రాపోతు తదితర విగ్రహాలకు రంగులు అద్దిచ్చే కార్యక్రమం చేపడుతూ బోనాల పండగ నిర్వహిస్తామని తెలిపారు. కాగా ఐదేళ్లకోసారి నిర్వహించే ఈ బోనాల పండుగను సందర్శించుకునేందుకు ములుగు జిల్లా నుండే కాకుండా భూపాలపల్లి, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల నుండి గిరిజనులు, గిరిజనేతర అనేకమంది భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారని, అమ్మవారు భక్తులు కోరిన కోరికలను తీరుస్తారని అందువలననే ఈ బోనాల పండుగకు భక్తులు వివిధ జిల్లాల, మండలాల నుండి వేలాదిగా తరలివస్తారని తెలిపారు. కాగా రొయ్యూరు, శంకరాజు పల్లి గ్రామంలోని ప్రజలందరూ కులస్తుల తో కలిసి భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో ఎంతో వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. ఆదివారం జరిగే బోనాల పండుగకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, బోనాల అనంతరం మధ్యాహ్నం అమ్మవారి ఆలయ సమీపంలో కీ.శే. పూజారి పుష్పవతి జ్ఞాపకార్థంగా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. లక్ష్మీ దేవర బోనాల పండుగ కార్యక్రమానికి మంత్రి సీతక్క ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని కమిటీ సభ్యులు దయ్యపు గంగరాజు, కండెల బాలకృష్ణ, పెద్ది కిష్టయ్య, మేష బోయిన రాములు, చిక్కాల లచ్చం పెద్దలరాజు, ఎం పోతురాజు కొయ్యల లచ్చం, కందుకూరి నీలాలు, మండపు లక్ష్మీనారాయణ, కాల్వపల్లి లక్ష్మీనారాయణ, ఇండ్ల రాంబాబు, ఆవుల నరసింహయ్య, పెద్ది వెంకన్న, బంగారు కృష్ణ, ఇండ్ల నగేష్, రెడ్డి రమేష్, కందుకూరి శేషు కుమార్ తెలిపారు.

## అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టండి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా సమావేశం**

**ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి**

**హాజరైన సిరిసిల్ల సోషల్ మీడియా బృందం**



**ముస్తాబాద్, మే 17(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రాజధానిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలల ప్రభుత్వ పాలన లో ఆరు గ్యారెంటీలు అమలుపై ప్రజలకు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బిజెపి లు ప్రభుత్వంపై చేసే అబద్ధపు ప్రచారాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని,పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సోషల్ మీడియాలో ప్రజలకు మరింత చేరువగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్ పాల్గొన్నారు. సమావేశం నిర్వాహనకు కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు సోషల్ మీడియా వారియర్స్ కృతజ్ఞతలు తెలిపారు.

## నార్సింగి మున్సిపాలిటీలో నేడే అవిశ్వాసం

- రాజేంద్రనగర్ ఆర్డీవో సమక్షంలో సమావేశం
- గోవా క్యాంపు నుండి నేరుగా సమావేశానికి కాంగ్రెస్ కౌన్సిలర్లు



**గండిపేట, మే 17(నిఘా న్యూస్):** నార్సింగి మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం శనివారం ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నార్సింగి మున్సిపాలిటీలో మొత్తం 18 మంది కౌన్సిలర్లు ఉన్నారు. చైర్మన్ దార్గుపల్లి రేఖ, వైస్ చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్ లపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని గత నెలలో 12 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి జిల్లా కలెక్టర్ కు లేఖ అందించారు. ఈ నేపథ్యంలో అధికారులు అవిశ్వాస తీర్మానంపై చర్చించేందుకు శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా నార్సింగి మున్సిపాలిటీలో చైర్మన్,వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఉన్నారు. చైర్మన్ గా రేఖా యాదగిరి,వైస్ చైర్మన్ గా వెంకటేష్ యాదవ్ వ్యవహరిస్తున్నారు. అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఆ పార్టీకి చెందిన 12 మంది కౌన్సిలర్లు గోవాలో క్యాంపు వేశారు. వారు నేరుగా సమావేశానికి గోవా నుంచి శనివారం రానున్నారు. మొత్తం మున్సిపాలిటీలో 18 మంది కౌన్సిలర్లు ఉండగా కాంగ్రెస్ పార్టీకి 13 మంది ఉన్నారు. అవిశ్వాస తీర్మానం సమావేశం రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరగనుంది. అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో నార్సింగి మున్సిపాలిటీ రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. అవిశ్వాస తీర్మానంపై కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ధీమాగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ చైర్మన్,వైస్ చైర్మన్ కుర్చీలను దక్కించుకునేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుంది. అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో కౌన్సిలర్లతోపాటు వివిధ రాజకీయ పక్షాల నేతలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆవిశ్వాస సమావేశాన్ని పక్కాగా నిర్వహించేందుకు మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నారు.

## అశ్వ వాహన సేవపై అమ్మవారి ఊరేగింపు



**వరంగల్, మే 17 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈరోజుతో ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి నిత్యనికం పూర్తిచేసి చతుస్థానార్చన జరిపి తదుపరి అమ్మవారికి డోలోత్సవం నిర్వహించారు. ఉదయం భద్రపీఠ సేవ సాయంకాలం అశ్వవాహన సేవపై అమ్మవారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాలలో ఉభయ దాతలుగా కమ్మ సేవా సంఘం వరంగల్ వారు వ్యవహరించారు. కమ్మ సంఘం అధ్యక్షులు మండడి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్ తదితరులు అనేకమంది అమ్మవారికి పట్టు వస్త్రాలు, పూలు, పండ్లు, పూజా ద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళ తాళాలతో వేద స్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి షోడశోపచార పూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపన మండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడిన తర్వాత హెూమం పూర్తి చేసి డోలోత్సవం వైభవంగా జరిపారు. ఆ తరువాత అమ్మవారికి భద్రపీఠ సేవా ఆలయానికి విచ్చేసిన భక్తకోటి అమితమైన ఉత్సాహంగా నిర్వహించారు. సాయంకాలం అశ్వవాహన సేవ వైభవంగా నిర్వహించబడింది. శుక్రవారం కూడా కావడంతో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ప్రసాదములు సక్రమంగా అందేలా ఆలయ ఈవో శేషు భారతి పర్యవేక్షించారు.

ఈరోజు కార్యక్రమాలకు ఉభయ దాతలైన కమ్మ సేవా సంఘం వరంగల్ పూజాది కార్యక్రమాలు నిర్వహింప చేయడమే గాక దాదాపు 200 మందికి మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కమ్మ సేవా సంఘం ప్రముఖులలో అధ్యక్షులు మండడి కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి గంగపురపు గంగవరపు రామకృష్ణ ప్రసాద్ ఉపాధ్యక్షులు కూనాటి హరిబాబు దనేకుల రాంబాబు దొడ్ల పోలయ్య ముప్పసాని అనిల్ కుమార్ త్రిపురనేని గోపీచంద్ డాక్టర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు. ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులలో వరంగల్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత తదితరులు ఉన్నారు.

## ఇంటెలిజెన్స్ అధికారుల హెచ్చరికలు



**విశాఖపట్నం, మే 17 (నిఘా న్యూస్):** ఏపీ లోని ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర నిఘా విభాగం కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఎన్నికల ఫలితాల (జూన్4) అనంతరం ప్రతీకార దాడులు జరిగే అవకాశం ఉందని తెలిపింది. పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఎపిఎస్‌పి బలగాలు పంపుతామని, అవసరమైతే కేంద్ర సాయుధ బలగాలను కూడా మోహరించాలని పేర్కొంది. ఈ మేరకు జిల్లాల ఎస్పీలకు సందేశం పంపింది.

## దేవాలయ స్థలంలో ఇంటి నిర్మాణం

- దర్జాగా బోర్డును తొలగించి నిర్మాణ పనులు
- బోర్డు తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు
- దేవాదాయ శాఖ ఇంచార్జీ ఈఓ చంద్రమోహన్





**రాజేంద్రనగర్, మే 17 (నిఘా న్యూస్):** కోట్ల రూపాయలు విలువచేసే దేవాదాయ భూమిని ఖాజేయాలని కొందరు కబ్జా రాయుళ్ళు పక్కా పన్నాగం పన్నారు. మణికొండ మున్సిపల్ ప్రాంతంలో గజం స్థలం లక్షలో పలుకుతుంది. దీంతో కొందరు కబ్జా రాయుళ్లు రెచ్చిపోయి మున్సిపల్ నెక్నాపూర్ సర్వే నంబర్ 112,116 లో ఉన్న స్థలం ఎలాగైనా కబ్జా చేయాలని పక్కా స్కెచ్ గీసుకున్నారు. అక్రమార్కులు చేస్తున్న కబ్జాల.పర్వం మాత్రం దేవాదాయ శాఖ అధికారులు సాగనివ్వలేదు. గతంలో ఇలాగే కబ్జా చేయాలని చూస్తే దేవాదాయ శాఖ అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని అక్రమార్కులు నిర్మించిన బెస్మిట్ ఫ్రీ కాస్ట్ లను భారీ పోలీసు బందోబస్తు నడుమ జేసిబి సహాయంతో కూల్చివేసి తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ శాఖకు సంబంధించిన స్థలమని బోర్డును పాతారు. కబ్జా విషయమై ఇంచార్జీ ఈఓ చంద్రమోహన్ ను వివరణ కోరగా తుల్జారామ్ భాగ్ శ్రీ గణేష్ దేవస్థానానికి సంబంధించి సర్వే నంబర్,112,166,125,లో ఏ 28.24 ఎకరాల భూమి ఉందని అన్నారు. అయితే గతంలో స్థలం కబ్జాకు కొందరు అక్రమార్కులు ప్రయత్నించగా ఘటన స్థలానికి చేరుకుని అక్రమాలను తొలగించి దేవాదాయ శాఖకు సంబంధించిన స్థలమని ఇందులో బోర్డును సైతం ఏర్పాటు చేశామని ఇంచార్జీ ఈఓ చంద్రమోహన్ చెప్పారు. అయితే మళ్ళీ కబ్జా రాయుళ్లు అధికారులు పాతిన బోర్డును దర్జాగా తొలగించి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు గోతులు తీస్తూ ముగ్గును పోసి మార్కింగ్ చేసి పనులను చేపట్టాలని నిర్ణయించారని అక్రమార్కులు చేస్తున్న పనులను గమనించిన కొందరు స్థానికులు దేవాదాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకుని పనులను నిలిపివేయించడం జరిగిందన్నారు. మళ్ళీ దేవుని స్థలం అక్రమించాలని చూస్తే నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి పీడి యాక్ట్ నమోదు చేయిస్తామని హెచ్చరించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై సమీక్ష

**ఓటర్ స్లిప్పుల పంపిణీ వంద శాతం చేపట్టాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్**



**ఖమ్మం, మే 17(నిఘా న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి ఓటర్ స్లిప్పుల పంపిణీ వంద శాతం చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, తహశీల్దార్లతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ, ధరణి పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ కు, తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో వుందో తెలియాల్సిన అవసరం ఉందని, ఈ దృష్ట్యా ఓటర్ స్లిప్పుల పంపిణీ, నమోదైన ప్రతి ఓటరుకు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ సంబంధిత బిఎల్ఓ ద్వారా చేపట్టాలని, ప్రతిరోజు సాయంత్రం 6గంటలకు పంపిణీ పురోగతిపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయాలని, ఏవేని చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే, వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మొదటి విడత శిక్షణ ఈ నెల 20న, రెండో విడత శిక్షణ ఈనెల 26న చేపట్టబడునని ఆయన అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 26న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ సామాగ్రి తీసుకొని, సంబంధిత పోలింగ్ కేంద్రానికి వెళ్లి, అక్కడే బస చేయాలన్నారు. రిసిప్షన్ కేంద్రం నల్గొండలోని నాగార్జున కళాశాలలో ఉంటుందని, ఈ నెల 27న పోలింగ్ పిమ్మట నేరుగా రిసిప్షన్ కేంద్రానికి పోలీస్ ఎస్కార్ట్ తో వెళ్లాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 15రూట్లు, ప్రతి రూటుకు రూట్ ఆఫీసర్ ని నియమించామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీఓ ఎం.రాజేశ్వరి, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, అనురాధ బాయి, రాంబాబు, సత్యనారాయణ,ఓఎస్డీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు పాడి గేదె మృతి



**పాలకుర్తి, మే 17 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలం హరిజన కాలనీ గ్రామపంచాయతీకి చెందిన ఐలేని దేవేందర్ రావుకు చెందిన బర్రె పిడుగుపాటుకు గురై మృతి చెందింది. గురువారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు పిడుగు పడింది. ఏంటి ఆరుబయట కట్టేసిన బర్రెపై పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. చనిపోయిన బర్రె విలువ సుమారు 70 వేలు ఉంటుందని బాధితుడు దేవేందర్రావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పరిహారమిచ్చి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com